ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

26-12-64

ఉదయం** Regd. A-999

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111034

సంపుటి 5 : సంచిక 84 * సికిందరాబాద్ 25-12-1964 శుక్రవారం * 6 పేజీలు · 7 పైసలు

ఆంధ్రభూమి చందారేట్లు

	ఏజెంటు ద్వారా రు.	కౌంటరు ద్వారా రు.	విడిగా రు.
సంవత్సరానికి	30.60	30.00	38.00
అర్ధ సంవత్సరం కి	15.30	16.00	20.00
మూడు నెలలకి	7.65	8.50	10.50
ఒక నెలకి	2.55	—	—

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 99 అంకెవరకు కాలం అంకెకి	4.00
కంట్రాక్టు 100 అంకె 12 నెలలకు	3.00
కంపెనీ, బండ్లు, కోర్టు నోటీసులు	6.00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	4.00

అడ్వర్టయిజ్‌మెంటు మేనేజర్
ఆంధ్రభూమి
సికింద్రాబాద్ (అం ప్ర)
వివరాలకు

రామేశ్వరందీవికి ఉప్పెనతాకిడి ఫలితంగా 200 మంది మరణం

పంబన్ రైలుబ్రిడ్జి నీటిపాలు; ధనుష్కోటిలో అపారమైన ఆస్తినష్టం; యాత్రికులబ్రెయిన్ గల్లంతు

జలమయమైన ప్రాంతాల ప్రజలకు విమానాలద్వారా ఆహారసరఫరా

రామలింగేశ్వరాలయం భద్రంగా ఉన్నట్టువార్త

మద్రాసు, డిసెంబర్ 24 (పి టి ఐ., యు ఎన్.ఐ)

ధనుష్కోటితో సహా రామేశ్వరం ద్వీపంలో కొంత భాగానికి నిన్న వచ్చిన ఉప్పెన దుంపు ఫలితంగా సుమారు రెండు వందలమంది మునిగిపోయి ఉంటారని భావిస్తున్నారు

ఈ విషయాన్ని నేడిక్కడ వర్తకశాఖ మంత్రులు వెల్లడించిన ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం రామ నాథ్ కలెక్టరు నుండి వైర్ లెస్ వార్తాతమకి సమాచారం అందినదని. ఆస్థినష్టం కూడా చాలా సంభవించినట్టు ఆయన తెలియచేశారని చెప్పారు.

నీటి మధ్య చిక్కుపడిపోయిన వారికి సహాయచర్యలు జరుగుతున్నాయి. మూడు వేల అన్నం పొట్లాలను తీసుకొని మదురై నుండి ఒక విమానం వెళ్ళినది రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ వి. రామయ్య ఆ విమానంలో ఉన్నారు.

ఆ దీవితో ఇంకా కాక పోతలు, కూరగాయాల పొట్లాలు తిరిగి వీర్చడం లేదు.

రామనాథపురం జిల్లా కలెక్టరు ప్రభుత్వానికి నివేదిక పంపుతూ ఉప్పెనవల్ల ధనుష్కోటిలో భారీ యెత్తున ఆస్తినష్టం సంభవించినట్టు తెలిపారు. రామేశ్వరం ద్వీపానికి ప్రధాన భూభాగానికి మధ్యగల ఏకైక రైలుమార్గంపైన మైలు పొడవున్న పంబన్ రైలు బ్రిడ్జి పూర్తిగా కొట్టుకుపోయింది. ద్వీపానికి పడవల ద్వారా కాకపోతలు రేపటి నుండి ప్రారంభం కాగలవని ఆశిస్తున్నారు.

అత్యంత ప్రాచీనమైన రామేశ్వరాలయం మాత్రం సురక్షితంగా ఉంది.

ధనుష్కోటివద్ద తుఫాను తొలగిపోయిందని పరదేశీయు కూడా చాలా పరకు తీసిందని నేడు మధ్యాహ్నం ఇక్కడికి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది

తుఫానువల్ల ఎంతనష్టం వాటిలి నది ప్రభుత్వ వర్గీయులు కచ్చితంగా అంచనా వేయలేక పోతున్నారు పూర్తిగా తగ్గు లో ఉన్న ద్వీపదక్షిణ భాగం ధనుష్కోటిఅధికంగా దెబ్బ తిని ఉంటుందని భావిస్తున్నారు.

ఇక్కడ పోలీసు హెడ్ క్వార్టర్స్‌నుకు చెందిన సమాచారాన్నిబట్టి మూడువేల కెక్కువమంది తమను చుట్టుముట్టిన భయంకరమైనతరంగాలమధ్య సురక్షితంగా ఉండగా ధనుష్కోటిపోస్టాఫీసు వద్ద తలదాచుకున్నారనితెలిసింది

మదరాసు ముఖ్యమంత్రి శ్రీ యం భక్తవత్సలం. దేవుడుదయం విమానంలో బయల్దేరి తుఫాను దెబ్బతిన్నప్రాంతాన్ని పరిశీలించి మధ్యాహ్నంవరకల్లా తిరిగి వస్తారు.

రైలుకు రైలే గల్లంతు

పంబన్ ధనుష్కోటి ప్రాంతంలో ప్రయాణంచేస్తున్న రైలులోని ప్రయాణీకులుగతి ఏమైనది వేటి అన్నదాన్ని పంకూ తెలియలేదు.

రైలుకు రైలే కొట్టుకుపోయిందేమో నని మదరాస్ ప్రభుత్వం చీఫ్ సెక్రటరి శ్రీ టి వి. వర్గీస్ తమ ఆందోళనను వెలిబుచ్చారని యు ఎన్. ఐ. విలేకరి వార్తిస్తున్నాడు

ఈ రైలులో రెండు బోగీలు యాత్రికులుఉన్నట్టు తెలుస్తున్నది.

లోక్‌సభ సంతాపం

రామేశ్వరంలో ఉప్పెన ఉత్పాతం ఫలితంగా ప్రాణ నష్టాలు సంభవించినందుకు లోక్‌సభ నేడు గాఢసంతాపాన్ని ప్రకటించింది.

ఆస్పటివరకు అందిన సమాచారాన్నిబట్టి 200 మందిదాకా "మరణించి ఉంటారని". ఐ. ఏ.యస్ విమానాలు లేదా హెలికాప్టర్లు సహాయకార్యక్రమాలు జరుగుతున్నవని హోమ్ మంత్రి శ్రీ నందా తన ప్రకటనలో పేర్కొన్నారు.

కమ్యూనిస్టు పక్షనాయకుడు శ్రీ అజయ్ ఘోష్ ఉప్పెన భీభత్సాన్ని గురించి తన ఘోరమైన వార్త పార్లమెంటుకు తెలియజేసిన తరువాత హోమ్ మంత్రి పై ప్రకటన చేశారు.

సింహళంలో కూడా అపార నష్టాలు

గంటకు 100 మైళ్ళ వేగంతో ఉప్పెన వెనుగాలులు సింహళ ఉత్తర మూడు కోస్తాతీరాలలో అపారనష్టాలు సంభవించినట్టు సింహళంనుండి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి.

కోస్తా పొడవునా వేలాది మంది

మిగతా రెండవ పేజీలో

కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ కె యల్ రావు గత బుధవారంనాడు న్యూఢిల్లీలో కలియా హైడ్రా లిక్విడ్ నుండలికి ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం.

"స్వతంత్ర నాగారాష్ట్రం కోసమే పట్టుపడితే చర్చలకు తావులేదు"

శాంతి చర్చలపట్ల ప్రభుత్వవిధానంపై ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 (పి. టి. ఐ)

స్వతంత్రనాగాలాండ్ కోసం పట్టుపడితే తప్ప నాగా విరోధులు పట్టుపట్టేపక్షంలో ఇంకా చర్చలుజరిపే అవకాశంలేదని ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి నేడు ప్రకటించారు.

నాగ్యాంగం పరిహారం చేయడానికి లోబడిఉండడానికి అంగీకరిస్తే. "మన మౌలిక అభిప్రాయాలకు విరుద్ధంగా లేని స్వల్పవిషయాలను ప్రభుత్వంపరిశీలించవచ్చునని ఆయన అన్నారు.

నాగాలాండ్ విషయంలో ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని గురించి పార్లమెంటరి కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశంలో మా అంతకు ముందు కార్యవర్గ సమావేశంలోనూ ప్రధాని వివరించారు.

నిక్కమ్, భూటాన్‌కు ఇచ్చినటువంటి పరిష్కారం నాగాలాండ్‌కు కల్పించే పరిష్కారంకాదనిపార్లమెంటరి కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి చేసినట్టు తెలుస్తున్నది

నాగాలాండ్ శాంతిసంస్థాపక సంఘ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ రెవరెండ్ మైఖేల్ స్కాట్ ప్రకటనల పట్ల పలువురు కార్యవర్గ సభ్యుల ఆగ్రహం ప్రకటించినట్టు తెలుస్తున్నది ఈ సంస్థనూ రద్దుచేయాలని కూడా కొందరుసభ్యులు అభ్యర్థించారు

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ యత్నాలతో ఎట్టి సంబంధంలేదని ప్రభుత్వం ప్రకటించాలని కేంద్ర శాంతి సంస్థాపకా కార్యదర్శి ఆయన స్వీకరించకుండా నిరుత్సాహపరచాలని కోరుతూ పార్టీ కార్యవర్గ సభ్యులు ముగ్గురూ తరువాత ఒక ప్రకటన చేశారు.

ప్రాంతీయ సమగ్రతనుభంగం ఉద్దేశ్యంతోపట్టిన తమ సంఘ కార్యా

(మిగతా రెండవ పేజీలో)

సైగాన్‌లో బాంబు పేలుడు: 66 మంది మరణం

సైగాన్, డిసెంబర్ 24 (యాయిటర్)

సైగాన్‌లో నేడు బాంబు పేలుడు సంభవించగా 52 మంది అమెరికన్లు, ఒక ఆస్ట్రేలియన్ తోసహా 16మంది మరణించారు

కొత్త కంపెనీల ఈక్విటీ వాటాలలోపెట్టుబడులకు పన్ను పరపతి సౌకర్యం

లోక్‌సభలో ఆర్థిక మంత్రిప్రకటన:పథకం అమలుకు వచ్చే ఆర్థిక బిల్లులో ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబర్ 4 పి. టి. ఐ)

ఇకమీదట ఈ క్విట్ లలో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించడానికి ఆర్థిక మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి నేడు లోక్ సభలో కొన్ని సౌకర్యాలు ప్రకటించారు. ఈ చర్యలు వచ్చే ఆర్థిక బిల్లులో పొందపరుస్తారు.

పారిశ్రామిక సంస్థలు కొత్తగా జారీ చేసే షేర్లలో పెట్టే అన్ని పెట్టుబడులపై ఈ మీద పన్నుల పరపతి వర్తిస్తుందనవచ్చునని శ్రీ కృష్ణమాచారి చెప్పారు ఈ సౌకర్యం వల్లే పరిశ్రమలకు లభించింది. వర్తకాన్ని పొందే పద్ధతి గురించిన వివరాలను త్వరలో ప్రకటిస్తారు.

కొత్తగా పరిశ్రమలు ప్రారంభించే కంపెనీలు కొలి వర్తకాయంగా జారీ చేసే ప్రాథమిక షేర్లలో పాలుపంచుకునే వర్తకులు పెట్టుబడులు కొన్ని పరిమిత సంవత్సరాలవరకు రెండుకాటు ఆదాయపన్నుల పరిమితి వర్తిస్తుందనుకుంటే ప్రభుత్వంనుండి సహాయం పొందవచ్చునని ఆర్థికమంత్రి చెప్పారు. ఈ సహాయం పొందడానికి పెట్టుబడిదారులు తమ పెట్టుబడులు విషయంలో పెట్టుబడి మొత్తంలో ఐదు శాతానికి ఆపెట్టుబడులు మొదటి పెట్టుబడి పెట్టినవ్యక్తి అధీనంలోనే ఉండి మరొకరికి బదిలీచేయకుండా చేయవలసి ఉంటుంది.

ఈ పెట్టుబడిని పేరో శాశ్వతాదృష్టితో పెట్టవలసిగాక నిలకడగా పెట్టుబడి పెట్టాలనే ఉద్దేశ్యం కలవారే పెట్టేటు చేయడానికి ఈ పథకాన్ని కలిపిదిగా రూపొందించారు. 15 నెలల మేరకు ఉండే పెట్టుబడుల విషయంలో పెట్టుబడి మొత్తంలో ఐదు శాతానికి ఆపెట్టుబడులు మొదటి పెట్టుబడి పెట్టినవ్యక్తి అధీనంలోనే ఉండి మరొకరికి బదిలీచేయకుండా చేయవలసి ఉంటుంది.

త్వరలో విడుదల!



తారాగణం : ఎ. నాగేశ్వరరావు, సావిత్రి, జగ్గయ్య, గుమ్మడి, రేలంగి

దీపక్ హైదరాబాద్ అలంకార్ సికిందరాబాద్

శ్రీనివాస్-వరంగల్

డిస్ట్రిబ్యూటర్లు : అనిల్ ప్రకాశ్ ఎంటర్ ప్రైజెస్

పార్లమెంట్ సమావేశాలు వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబర్ 24

లోక్‌సభ రాజ్యసభ సమావేశాలు నేడు నిరవధికంగా వాయిదా పడ్డాయి

చైనాపట్ల విదానంలో ఎట్టి మార్పు లేదు

సంప్రదింపులు సాగించడానికి కొత్త పరిణామాలు ఏవీ రాలేదని లోక్‌సభలో శాస్త్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 (పిటిఐ)

కొలంబో ప్రతిపాదనలను ఆమోదించడంవల్ల చైనాతో చర్చలు జరిపే ప్రశ్న పై ప్రస్తుతానికి లేదని ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి నేడు లోక్‌సభలో ప్రకటించారు

చైనాపై ప్రధానిచేసిన ప్రకటనలలో "పై విధ్యాలు ఉన్నాయనిపేర్కొంటూ డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా తదితరులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని పురస్కరించుకొని ఆయన పై విధంగా ప్రకటించారు

డాక్టర్ లోహియా "అపార్థం" లేకుండా ఆ విధంగా అభిప్రాయ పడ్డారని. శ్రీయుతులు ప్రకాశ్‌వీర్ శాస్త్రి యస్. యం. బెర్జ్ ఆయనతో ఏకీభవించారని, అందువల్ల ప్రభుత్వ విధానాన్ని పునః పరిశీలించడం అవసరమైనదని ప్రధాని అన్నారు.

అధర్‌లోని నిష్పక్షపాత మండలంలో ఏ పక్షానికి చెందిన దౌత్యాధికారులూ కూడా ఉండరాదని అంగీకరించినా ఇండియా సింహళ ప్రభుత్వానికి తెలిపిన వాటిమంది కొత్త పరిణామాలేవీ రాలేదని ఆయన అన్నారు.

దేశ గౌరవ ప్రతిష్టలకు అణుగుణంగా ఉన్నంత మేరకు ఏ వివాదాన్నైనా శాంతియుత పద్ధతులలో, పరస్పర చర్చలద్వారా పరిష్కరించుకోవాలన్నదే ఎప్పుడైనా భారత ప్రభుత్వ విధానమని ప్రధాని అన్నారు

చైనాపట్ల భారత ప్రభుత్వ విధానంలో మార్పేమీ లేదని ఆయన అన్నారు.

ఒక్క అంగుళంకూడా భూభాగాన్నయినా చైనాకు అప్పగించమని ప్రధాని నిస్సంశయమైన ప్రకటనచేయాలని శ్రీయుతులు రాఫీఅహ్మద్ కిద్వాయ్, మధులిమాయేలను నేడు లోక్ సభ మండి బహిష్కరించారు.

గత సోమవారం నుండి సభ నుండి స్పీకర్ బహిష్కరించిన సోషలిస్టు సభ్యుల సంఖ్య నిరితోకకు పెరిగింది.

ప్రశ్నోత్తరాల సమయం అయిపోగానే ప్రధానిని ప్రకటన చేయవలసి-

(మిగతా రెండవ పేజీలో)

గొడవతెచ్చిన కౌగిలి

ఆరిస్ డిసెంబర్ 24

బ్యాయరల్ రివల్లిక్ అధ్యక్షుడు బావర్ ఒక అందమైన యువతిని కౌగిలించుకున్నప్పుడు తీసిన ఫొటో ఒకటి బ్యాయరల్ రివల్లిక్‌కు పొరుగు అల్బేనియాకు మధ్య దౌత్యవిభేదాలు చిన్నపాటి విభేదానికి దారితీసింది

ఆ ఫోటోను ఒకకరపత్రంలో ముద్రించి బావర్ ఒక నిరసనను ముద్దు పెట్టుకున్నారని ప్రాసి ఒకరపత్రాలను టిరానాలో పంచిపెట్టారు

బ్యాయరల్ రివల్లిక్ రాయబారి అటి కరపత్ర ప్రచురణకు అభ్యంతరం తెలుపుతూ ఆఫోటో ప్రెసిడెంట్ బావర్ పెళ్ళి పండగప్పుడు పదువుతో కలిసి తీయించుకున్నదని వివరించారు.

లోక్‌సభనుండి మరి ఇద్దరు ఎస్.ఎస్.పి. సభ్యుల బహిష్కరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 (పి. టి. ఐ.)

సభా కార్యక్రమ నిర్వహణకు అడ్డుపనిగా అంతరాయం కలిగించినందుకు మరి ఇద్దరు సోషలిస్టు పార్టీ సభ్యులు శ్రీయుతులు రామ్‌సేవక్ యాదవ్, మధులిమాయేలను నేడు లోక్ సభ మండి బహిష్కరించారు.

గత సోమవారం నుండి సభ నుండి స్పీకర్ బహిష్కరించిన సోషలిస్టు సభ్యుల సంఖ్య నిరితోకకు పెరిగింది.

ప్రశ్నోత్తరాల సమయం అయిపోగానే ప్రధానిని ప్రకటన చేయవలసి-

(మిగతా రెండవ పేజీలో)

అమితానందాన్నిచ్చే క్రిస్‌మస్...
నవోత్సాహాన్నిచ్చే నూతన సంవత్సరం!



పనామాను బహూకరించండి.
ఉల్లాసకరమైన, ఉత్సాహకరమైన హాయినిగొలిపే పనామా కాల్చి ఆనందించతగినదేగాక బహూకరించతగినది కూడా.

బహూకరించుటకు 200 సిగరెట్లుండే కార్టన్లలో దొరుకును.

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి-56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ!

GT,GP-L25TL Greens' Advtg.

పంచాంగం

శుక్రవారం 25-12-1964

స్వస్తిశ్రీ చాంద్రమాన క్రోధినామ సంవత్సర మార్గశిర కృష్ణ పంచమి మధ్యాహ్నం గం. 1.10 నిం॥ వరకు తదుపరి అష్టమి ఉత్తర రాత్రి గం॥ 11-41 నిం॥ వరకు. తత్పశ్చాత్ నవమి, వర్జ్యము మధ్యాహ్నం గం॥ 12-31 నిం॥ నుండి గం॥ 1-51 నిం॥ వరకు.

ఉదయము ఉద్యోగ ప్రయత్నము అనుకూలం, ప్రభుత్వాధికారులతో సంప్రదించుటకూ, వివాహ ప్రవర్తికి శుభము కాదు

మధ్యాహ్నం పాయ సమయములు ప్రయాణములకూ, సంగీత, నాట్య, కళారంగ సంబంధ విషయములకూ, వ్యాపారమునందు పెట్టుబడులకూ అనుకూలంకాదు

వ్యాపార రంగం:- బంగారం ధర మాత్రమే హెచ్చుగు వెండి ప్రతి, ఆవనిపార ధరతగ్గును మాత్రమే. మాసిగింజలు, పప్పులు, పేర్లు యథాతథముగానుండును.

ఆంధ్రభూమి

శుక్రవారం, 25 డిసెంబర్ '64

అగ్రనాయకత్వంలో సిద్ధాంత సంఘర్షణ

కేంద్రమంత్రుల విభిన్న స్వరాలు యిటీవల మరీ హాట్టుంగా వినిపిస్తున్నాయి.

శ్రీ ఎస్. కె పాటిల్ మొన్న హైదరాబాదులో ఒక సందర్భంలో ప్రసంగిస్తూ "సంక్షేమ రాజ్యం" అనే ఆశయానికి తాను వ్యతిరేకినన్నారు. ఐతే చిన్న హింస పెడుపెట్టారు. ఉయ్యాల మండి అంత్యక్రియల వరకూ అన్ని అవసరాలకూ వ్యక్తులు ప్రభుత్వంపై ఆధారపడే వ్యవస్థనే 'సంక్షేమరాజ్యం' అంటే అటువంటి వ్యవస్థను తాను సమర్థించనన్నారు.

తన భావాలను స్పష్టంగా చెప్పినందుకు ఆయన మనం అభినందించాలి. ఐతే-అభినందనకు మనం కూడా చిన్న హెచ్చరికపెట్టవచ్చు: పండిత నెహ్రూ ప్రధానిగా ఉన్నన్నాళ్లు సంక్షేమరాజ్య స్థాపన తమ ధ్యేయమని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం తీర్మానించిన సమయాల్లో, ఆ పని సమావేశమప్పుడు, భువనేశ్వర్ సమావేశమప్పుడు శ్రీ పాటిల్ మౌనం వహించకుండా వ్యతిరేకించి ఉంటే నిజంగా అభినందనకు పాత్రులయేవారు. ఇన్నేళ్లూ ఊరుకుని యిప్పుడు (నెహ్రూ అనంతరం) యీ విధంగా మాటాడడం విచిత్రంగా ఉంది.

కేంద్రంలో బాధ్యతాయుతమైన మంత్రిగా ఉంటున్న పాటిల్, తాను సంక్షేమరాజ్య సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ప్రధానికి స్పష్టంచేశారో లేదో తెలియదు. సంక్షేమరాజ్యాన్ని వ్యతిరేకిస్తున్నప్పుడు సోషలిజాన్ని సైతం వ్యతిరేకిస్తున్నారని అనుకోవలసివస్తుంది. ఆయన అంగీకరించని "ఉయ్యాలమండి అంత్యక్రియల" వరకూ అదే సిద్ధాంతాన్ని అమలులో పెట్టడమే సోషలిజమ్ ధ్యేయం. కేంద్రప్రభుత్వం సోషలిస్టు స్థాపనకు కటుబడి ఉంది. ఆవిధంగా దేశాన్ని వాగ్దానం చేసింది. ఆ ధ్యేయాన్ని అంగీకరించని పాటిల్ కేంద్రంలో మంత్రిగా ఉంటున్నారన్న మాట. ఆయన ఎలా సమన్వయపడుతున్నారనేదివివరించడం ధర్మం. అనవసరంగా ప్రజానీకం కొన్ని భ్రాంతులు పెట్టుకోవడం దేనికి?

కేంద్రీ పాలకవర్గంలో రెండు వర్గాలు మొదటిమండి ఉన్నాయి. ఎవరి విశ్వాసాలు వారివి. సంక్షేమరాజ్యాన్ని వ్యతిరేకించే హక్కు శ్రీ పాటిల్‌కు తప్పకుండా ఉన్నది. ఐతే అలా వ్యతిరేకిస్తూ కూడా సోషలిస్టు మంత్రివర్గంలో ఉండే హక్కు ఉన్నదా అనేది ప్రశ్న. ఆ సంగతి ప్రధాని ఆలోచించవలసి ఉంది.

"అందరికీ సమానావకాశాలివ్వడంతో సంతృప్తిపడాలి గాని ఎంతటి ప్రభుత్వమైనా ప్రతి వ్యక్తి పరిపోయానికి రాలేదు. అది ప్రభుత్వం పని కాదు." అన్నారాయన. అంతవరకే అయితే వ్యాపిటలిస్టు ప్రభుత్వాలు కూడా అవని చేస్తున్నాయి. అమాటకొస్తే అంతకన్నా ఎక్కువచేస్తున్నాయి. బ్రిటన్ అమెరికాలలో కూడా సంక్షేమ రాజ్యపు రక్షణలు చాలావరకూ అమలులో ఉన్నాయనేది శ్రీ పాటిల్‌కు తెలిసే ఉండాలి. అమేరకైనా ఇండియాలో సాధ్యం చాలని ఆయన అంగీకరించారా?

అటువంటప్పుడు, అధికారికంగా కాంగ్రెస్ పాలసీ యని చెప్పబడుతున్న "ప్రజాస్వామిక సోషలిజమ్" అంటే తన నిర్వచనమేమిటో స్పష్టం చేయడం శ్రీ పాటిల్ కర్తవ్యం. ప్రధాని ఒకటిచెప్పి తక్కిన మంత్రులు తలకొకరకంగా వ్యాఖ్యానాలు చేస్తూంటే ప్రజలు అయోమయంలో పడతారు కొందరు మంత్రులు సోషలిజమ్‌కోసం పాటుపడుతూ, మరికొందరు సోషలిజాన్ని వ్యతిరేకిస్తూంటే, కేంద్రానికి సిద్ధాంతికంగా ఒకగమ్యంలేకుండాపోతోంది.

నేడు అదే జరుగుతున్నది. ప్రభుత్వానికి ఉమ్మడి లక్ష్యం అనేది కనీసం హైగూపంలో కూడా లోపించింది. ఈ కొత్త పరిణామాన్ని ప్రజలు ఆందోళనతోగమనిస్తున్నారు. అగ్రనాయకులలో సోషలిజమ్‌లో నిజంగా నమ్మకం ఉన్నవారుమైనారిటీసంఖ్యలో ఉన్నారు. అధికారికంగా పాలసీ మాత్రం సోషలిజమ్ అంటారు. తత్ఫలితంగా అమలుజరిగే విధానం అతుకులలోంతగావరణమిస్తున్నది. పార్టీలో సమైక్యతకోసం విభిన్న మనస్తత్వాల ముఖ్యనాయకులు పదవిలో ఉండవలసిన అవసరం ఏర్పడింది. సోషలిస్టు విధానాలను అమలు పరిచాలా విడనాడాలా అనే సమస్య వచ్చేసరికి అధికారికంగా విడనాడడం కుదరదు. అంచేత వాచాలనమాత్రం అనే వల్లించి విధానాలను మాత్రం ఎవరికి తోచినవి వారు అనుసరిస్తున్నారు. శ్రీ పాటిల్ వంటివారు ఉండబట్టలేక అప్పుడప్పుడు తమ అంతర్యాన్ని వెల్లడిస్తూంటారు.

పరిస్థితి యిలాగే కొనసాగడం కష్టం. బలాబలాలను తేల్చుకోవలసిన అగత్యం ఒకనాటికిరాకతప్పదు. మొన్నటి గుంటూరు ఏఐసిసి. సమావేశంలో వామపక్షీయుల పలుకుబడి తగ్గించబడింది. వాళ్లను కొంతవరకూ వెనక్కి నెట్టారనడానికి ఆధారాలున్నాయి. వచ్చే దుర్గాపూర్ కాంగ్రెస్ మహాసభలలో సోషలిస్టు వర్గంవారిని మరికొంచెం వెనక్కి నెట్టవచ్చు. వారికి గాలి వ్యతిరేకంగా ఉందనడానికి నిదర్శనలు కనబడుతున్నాయి.

ఆకేరుపై మూడు ఆనకట్టలకుశంకుస్థాపన

వరంగల్, డిసెంబర్ 24 పి.టి.ఐ. ముసేరువరికి ఉపనదులయిన ఆకేరుపై నిర్మించదలచిన మూడు ఆనకట్టలకు వరంగల్ జిల్లాలో రెళ్ళకుంట, మదనుర్తి, ఉగ్గంపల్లి అవద్ద రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఎ. పి. మల్లారెడ్డి శంకుస్థాపన చేశారు.

రాజకీయ పర్యావలోకనం

విద్యా సమావేశాలలో విశేషాల పరిశీలన

ఉస్మానియా, ఆంధ్ర వెంకటేశ్వర విశ్వ విద్యాలయాల అనుబంధ కళాశాల అధ్యాపకుల, యూజమాన్య సంఘాల "సమితి" ఆధ్వర్యాన కళాశాల విద్యా సమావేశం డిసెంబరు 19, 20, 21 తేదీలలో రావుబహద్దూరి వెంకటరామారెడ్డి స్త్రీల కళాశాలలో జరిగింది ఈ సమితికి 20 వ తేది ప్రారంభోత్సవం జరిగింది అంటే పర్వదినంలోనే సమితి పర్యాటులేసిన విద్యా సమావేశాలన్నమాట. ఇవి మూడు రోజుల సమావేశానంతరం సంగ్రహించి కనిపించిన దేమంటే ఉస్మానియా విశ్వవిద్యాలయపు ప్రైవేటు కళాశాలల యాజమాన్యసంఘం. ఉపాధ్యాయులసంఘ, ఆంధ్ర విశ్వవిద్యాలయపు ప్రైవేటు కళాశాలల యాజమాన్యసంఘం. ఉపాధ్యాయసంఘం, అలాగే వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సంఘాలు అన్నీ సమ్మిళితంచేసి ఒక కాన్ఫెడరేషన్ పర్యాటు చేయటానికి ఈ విద్యా సమావేశాలు ఉపకరించాయని ఇలాగేర్పాటు చెయ్యటం అభినందనీయమేగాక ఉపయోగకారి కూడా. కనుక అవ్యాపిద్దాం.

ఈ సమావేశాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాధికారులు, 4 విశ్వ విద్యాలయాల విద్యావేత్తలు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రతినిధులు, పరిశీలకులు, పత్రికాప్రతినిధులు, కళాశాలపాత్రికాల్లో విశేషాధ్యాయులు, యాజమాన్య సంఘాలతరఫున విద్యవేత్తలు అనేక వ్యక్తులు సాంఘిక సేవాతత్పరులు-ఇన్ని విధాలైనవారు పాల్గొన్నారు, దీనికి ప్రధాన కారణం శ్రీమతి దుర్గాబాయి సమావేశానికి ప్రధాన దైవకర్తగా వుండి శ్రద్ధ తీసుకోవడమే. డబ్బుకు గూడా లోటు తెలుకుండా రాష్ట్ర ప్రభుత్వం రు 25 0లు యు జి సి రు 1600 లు యిచ్చారు. న్యూస్పేపర్ కళాశాలవారు సెమినార్ నిర్వహణ బాధ్యత స్వీకరించారు. ఇంకా ఇతర్రా అనేకులు అనేక విధాల సహకరించారు. కనుక సమావేశం ఉన్నత స్థాయిలో జరిగింది.

మరో విశేషం సాధారణంగా జరిగే సమావేశాలలో పంతకాలు పెట్టి ఎవరి పనులు వారు చూసుకుంటూ అసలు సమయానికి కోరం లేకుండా పోయి పట్టుగాక, ప్రతినిధులంతా ఉత్సాహంతో కడాసటన్ మూడురోజులపాటు సమావేశంలో చర్చలలో పాల్గొన్నారు కొందరుయువకులు కూడా యిందులో వుండటం గమనార్హం

ఈ సమావేశాల్లో దేశముఖ్ తదితరులు ప్రముఖపాత్ర వహించారు.

సమావేశాలు వేళకు జరగటం సెమినార్స్ జయప్రదం కావటానికి శ్రీమతి దుర్గాబాయి కారకురాలు అయితే విద్యాసమావేశాల్లో ఆమెకు అంత శక్తి ఎందుకు కలిగింది? దీనికి ఆమే సమాధానం చెప్పారు. సాంఘిక సంక్షేమం అంటే యిన్నాళ్ళూ కేవలం కళాంగులకు, అణాధులకు, భర్తనే త్యజించినవారికి సేవచేయ్యటమే సేవా భావన వున్నది ఇది కేవలం నుడిగట్టుకూర్చొనటమే మన దేశంలో సాంఘిక ఉద్యమాలన్ని విద్యావిభృద్ధికి కృషి చేశాయి. కనుక సాంఘిక కార్యకర్తల పంకుచిత దృక్పథాన్ని మార్చగామిగా తాని సమావేశాల్లో పాల్గొంటున్నానని శ్రీమతి దుర్గాబాయి చెప్పారు.

స్వచ్ఛంద సేవా సంస్థలు విద్యాభివృద్ధిలో నిర్వహించదగు పాత్రగురించి జరిగిన సెమినార్‌కు ఆమె అధ్యక్షత వహించారు. ఆమె అధ్యక్షోపన్యాసంలో చిత్రమైన విషయాన్ని వెల్లడించారు. కాక్ ఫెలర్ సంస్థమనదేశంలో కొన్ని సంస్థల అభివృద్ధికి ద్రవ్య సహాయం చేస్తామని ముందుకు వచ్చగా, అలాంటి సంస్థలు మా దగ్గరలేవు కనుక ఆ ద్రవ్య సహాయం స్వీకరించకూడదని కాంత ప్రభుత్వం తెలియచేసిందట. ఈ విషయమై ఏ స్వచ్ఛంద సంస్థమాకనీసం సంప్రదించనూ లేదట. దీనికి వ్యాఖ్య అనవసరం.

అదే సెమినార్‌లో దుర్గాబాయిగారు ప్రభుత్వ చిత్తశుద్ధికి గీటురాయిగా కొన్ని ప్రశ్నలు వేశారు.

స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని ఆరించటంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నదా?

2. స్వచ్ఛంద సంస్థల్ని సమానహోదాలో చూస్తారా?

3 ప్రభుత్వం యిచ్చే సహాయానికి తోడు కొంత సహాయం యివ్వవలసిందిగా కోరకుండగా వే, స్వచ్ఛంద సంస్థలకు తోడ్పడలేరా?

4. స్వచ్ఛంద సంస్థల గత సేవలనేవారిచ్చే సహాయంగా పరిగణించగలరా?

5. కాక్ ఫెల్లర్, ఫోర్డ్, పి ఎల్, 480, ఆసియా స్థాపక సంస్థలు ద్రవ్య సహాయం చేస్తామన్నప్పుడు స్వచ్ఛంద సంస్థల్ని సంప్రదిస్తారా?

ప్రణాళికల్లో ఏ యిబ్బంది వచ్చినా విద్యాకార్యక్రమాలలో కోతపెట్టటాన్ని కూడా శ్రీమతి దేశముఖ్ ఖండించారు

ఢిల్లీలో వుంటూ కేంద్ర ప్రభుత్వ కార్యకలాపాలతో సన్నిహిత సంబంధం గల దుర్గాబాయిగారు యీవివరాలన్ని చెప్పటం విశేషం, విద్య పట్ల ఆమె యింతటి ఆసక్తి కనబరచటం చాలా హర్షదాయకం.

దేశముఖ్ సూచనలు

ఈ సమావేశాలకు జీవంపోసిన వ్యక్తి దేశముఖ్. ఆయన కేవలం కార్యదక్షుడే యుతమైన ప్రతిపక్ష నాయకుని వలె హుందాగా శోభనంగా, నిర్మొహమాటంగా మాట్లాడారు. రెండుమార్లు ఆయన మాట్లాడారు.

ఒక రబ్బరు గొట్టంలో నీళ్ళుపోసి క్రింద పైన ఒత్తిడిలేస్తే- మధ్యలో ఉబ్బినట్టు క్రమేణా అవి పెద్దవై నిరంతరా పోవడంలో మన విద్యా విధానానికి ఉపమానంగా శ్రీ దేశముఖ్ చిత్రించారు, విద్యా రంగం విస్తృతం కావాలని సంఘం అభిలషిస్తున్నది. అంటే ఎక్కువగా డిగ్రీలు గలవారు కావాలని అర్థం. ఇది క్రింద ఒత్తిడి మంచి అర్హత నైపుణ్యం, సమర్థతవున్న పట్టభద్రులు అవసరమని అనే సంఘం పైన ఒత్తిడి చేస్తున్నది. ఈ రెండు ఒత్తిడుల మధ్య నీరసంటివిద్యార్థులు రెండుమార్గాలు పట్టి పరోవిధంగా విద్యా విధానం ముగించి సంఘంలో పడుతున్నారు మన విద్యా విధానం కూడా యిందుకు తోడ్పడుతున్నది. పరిశీలం సమితిని ప్రశ్నించారు శ్రీ దేశముఖ్ ?

సంఘాపరిధులకు అనుగుణంగా విద్యా విధానం వుండాలి. ఇతర దేశాలు చూసి అయినా మనం విద్యకు యింకా ఎంతో ఖర్చు పెట్టవలసివుంది ఈ సందర్భంలో శ్రీ దేశముఖ్ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిని విమర్శించారు. ఇతర కళాశాలలో మనల్ని పోల్చుకొని వారికంటె ఎక్కువ శిక్షణాభివృద్ధిని

ఎన్. భూలపాణి

ముఖ్యమంత్రి అన్నవిషయం ప్రస్తావించి అలా ఎవరూ అనరని, కాని ఉపాధ్యాయులు హుందాగావుంటూ, త్యాగబుద్ధితో పనిచేస్తూ, వుండాలని ఉపాధ్యాయులు పాలించబడాలో లేదో గమనించటం కూడా అవసరమని దేశముఖ్ సూచించారు. దేశాభివృద్ధికి విద్యాభివృద్ధి ఎంత అవసరమో చెప్పటానికి శ్రీ దేశముఖ్ రాజకీయాల ఉదాహరణలుచూపారు.

కాన్ఫ్లిక్ట్ విషయంలో శ్రీ దేశముఖ్ చేసిన సూచన పరిశీలించదగింది. పాంచాత్య విజ్ఞాన శాస్త్రాభివృద్ధికి, ఇంగ్లీషు ద్వారా నేర్చుకొనక తప్పదు గనక యూనివర్సిటీలో ఆంగ్ల భాషతప్పదు, కాని సామాన్య ప్రజానీకానికి అవసరమైన పాంచాత్య జ్ఞానాన్ని అందించేందుకు మాతృభాషకన్న మరొకటి అధ్యం. అలాగే విద్యార్థులు ఇంగ్లీషు భాష ద్వారా విద్యాభ్యాసం చేసినా, మాతృభాషలో జాతీయం కాగా వ్యక్తం చెయ్యటానికి వీలౌతుంది. ఢిల్లీ యూనివర్సిటీ ఈ పద్ధతి ప్రవేశ పెట్టింది. ఇతరులుకూడా దీన్ని అనుసరించి చూడాలి. ఇంగ్లీషు స్థానే హిందీ అనటం అర్థరహితం, అసంభవం అవస్యాం అనికూడా శ్రీ దేశముఖ్ పార్శ్వభావాల మధ్య చెప్పారు.

జాతీయ సమైక్యతా సంఘం ఎందుకు సమావేశం కావటం లేదో అర్థం కావటం లేదంటూ, పైకావారు మనల్ని సమైక్యాన్ని చేరానుకుంటున్నారని, విమర్శించారు.

తమ ప్రసంగమంతటిలోనూ అనుబంధ కళాశాలల అధ్యాపకులు యూనివర్సిటీ ఉపాధ్యాయులతో సమానస్థాయి అన్నివిధాలా ఇవ్వటాన్నియయన పొక్కిచెప్పారు.

యు. జి. సి. వైస్ చాన్సలర్ డాక్టర్ కొఠారి అభిప్రాయాన్ని తొంగిలించాలని మాటిమ్తూ, ఇతరదేశాలవలె మనం అభివృద్ధి కాకపోవటానికి క్రమించక పోవటమేనే విషయాన్ని పదేపదేచెప్పారు. ఒక దేశంలో అభివృద్ధి తోడ్పడిన శాస్త్రవిజ్ఞానం మనదేశంలోనుతోడ్పడుతుందని, సైన్స్ అంటే మంత్రంకాదని అయన అన్నారు.

కేంద్రవిద్యాశాఖకార్యదర్శి శ్రీపాల్ ఉపాధ్యాయుడి విషయంలో ఒకముఖ్య మాటను చేశారు. ఇన్నాళ్ళవలె యిక ముందుకూడా ఉపాధ్యాయుడువంఘానికి దూరంగా వుండరాదని. "హుందాగా" సంఘసేవలో పాల్గొనాలనీ అన్నారు ఆ "హుందా"లో ఎంతో అర్థం యిమడ్చవచ్చు.

చర్చాగోష్ఠులు

ఈసమావేశాల్లో జరిగిన సెమినార్స్ జయప్రదానికి గోష్ఠి (సింపోజియం)లంటే పరిపోతుంది. 9 విషయాలపై చర్చలుజరిగాయి, కొన్ని నిర్ణయాలు వచ్చాయి. అందులో స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సహించ బడాలనేది. విద్యారంగంలో స్వేచ్ఛ వుండాలనటం ప్రధానం. మిగిలినవి కొత్తమేమీకాదు. నిజాం కళాశాల (హైదరాబాదు) ప్రిన్సిపాల్ శ్రీ రాజగోపాల్ విద్యారంగంలో స్వేచ్ఛ విషయమై గట్టిగా వాదించారు మొత్తంమీద సెమినార్లు ప్రయోజనకరమైనవి అనటం అర్థరహితం, అసంభవం అవస్యాం అనికూడా శ్రీ దేశముఖ్ పార్శ్వభావాల మధ్య చెప్పారు.

జాతీయ సమైక్యతా సంఘం ఎందుకు సమావేశం కావటం లేదో అర్థం కావటం లేదంటూ, పైకావారు మనల్ని సమైక్యాన్ని చేరానుకుంటున్నారని, విమర్శించారు.

యుద్ధ విరమణ రేఖని పాటించవలసిన బాధ్యత ఇకపాకిస్తాన్‌కు లేదట

కాశ్మీర్‌కు రాజ్యాంగ నిబంధనల విస్తరణపై ఆక్రమిత కాశ్మీర్ నాయకుని వ్యాఖ్య

కరాచీ, డిసెంబర్ 24 పి.టి.ఐ. భారత రాజ్యాంగంలోని 370 వ 357 మూడ్రాలను జమ్మూ-కాశ్మీర్ ప్రాంతానికూడా వర్తింపచేసే మూడ్రాన్ని పార్లమెంటు ఉత్తరువు జారీచేయడంపట్ల యుద్ధ విరమణ రేఖ పాటింపు విషయమై పాకిస్తాన్ అంగీకరించిన నిబంధనలు బాటంతటనే తొలగిపోయాయని పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రభుత్వ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ ఖాన్ నిన్న ఇక్కడ వ్యాఖ్యానించారు

"ఇండియా ప్రెసిడెంటు గెజెట్ నోటిఫికేషన్ ఏకపక్షమైనది. ఉత్తర్వులు అమలు పరచడంనిమిత్తంకొనబడ్డయితే "ఆజాద్ కాశ్మీర్" ప్రత్యక్ష చర్యకు పూనుకొనగలదు అని అబ్దుల్ హమీద్ ఖాన్ హెచ్చరించారు

పాక్ ఆక్రమిత కాశ్మీర్ అధ్యక్షుడు ముజఫరాబాద్‌లో ఒక పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ పాకిస్తాన్ "ఆజాద్ కాశ్మీర్" వాసులకు అభ్యర్థించారు.

భారత ప్రభుత్వ చర్యకు నిరసన తెలుపడానికి పాక్ ఆక్రమిత కాశ్మీర్ అంతా సభలు జరిగాయని ప్రభుత్వ వార్తా సంస్థ ఆసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ పాకిస్తాన్" ప్రకటించింది.

కాశ్మీరుపై ఉత్తర్వు ఫలితంగా నిర్వచిత పరిస్థితిని గురించి పాక్ ప్రభుత్వం బ్రిటన్, అమెరికాలకు తెలియజేస్తూ తటస్థ రాజ్యాలు భారీ మొత్తపు సైనిక సహాయం చేసిన వెనువెంటనే ఇండియా ఈ తర్వాత గైకొన్నదన్న అభిప్రాయాన్ని ప్రకటించింది

భారత ప్రభుత్వం జారీ చేసిన కొత్త ఉత్తర్వును వ్యతిరేకించడానికి కాశ్మీర్ ప్రజలకు సంపూర్ణాధికారం ఉందని ఇండియాకు చెందని ప్రాంతంపై తమ రాజ్యాంగ సూత్రాన్ని వర్తింపచేయడం కాశ్మీర్ ప్రజల హక్కులకు భంగకరమని డాన్ వ్రాసింది. డాన్ వార్తా పత్రికపాక్ ప్రభుత్వ వర్గాలు వెలువరించిన అభిప్రాయాలపై ఆధారపడినట్టు తెలుస్తున్నది.

లంచంపుచ్చుకొన్న 55 మంది ఉద్యోగుల పట్టివేత

న్యూఢిల్లీ, డిసెంబర్ 24

1964 జనవరి-అక్టోబరు వెలల మధ్య నిత్యక్ష పోలీసు సంస్థ 55 కార్లు వలవన్నే. 54 మంది ప్రభుత్వోద్యోగులను లంచం పడుతూవుండగా పట్టుకున్నారు. అలా పట్టుబడినవారిలో రైల్వే శాఖ అసిస్టెంటు ఇంజనీరు ఒకరూ ఒక సూపరింటెండెంటు ఇంజనీరు ఒక గేరేజ్ ఇంజనీరూ, ఒక వర్క్స్ ఇన్‌స్పెక్టరూ, కేంద్ర ఎక్సైజు శాఖ ఇన్‌స్పెక్టరూ, ఒక కాంట్రాక్టరు ఇన్‌స్పెక్టరూ, పెలిఫోనుల సంస్థ సంఘం సభ్యుడొకరూ ఉన్నారు.

నిన్న లోక్‌సభలో శ్రీ విభూతి మిశ్రా శ్రీ కె.ఎన్. తివారీలు అడిగిన ఒకప్రశ్నకు సమాధానంగా దేశీయాంగ మంత్రి శ్రీ నైమిశలాల్ పాథీ దేనిని ప్రకటనలో పై వివరాలు వుంది.

ఈ కేసులు కాబూకు కొన్నివిచారణలో. ఒక వ్యాపారసంస్థ కాబూకు బిలులను త్వరితంగా మంజూరు చేసేందుకుగాను ఒక గేరేజ్ ఇంజనీరు. 10 వేలూ, అసిస్టెంట్ గేరేజ్ ఇంజనీరు. 5 వేలూ లంచం పుచ్చుకున్నారు. అధికారిక్యా ఉపకారం చేసినందుకుగాను ఉత్తర మండల రైల్వేకు చెందిన వర్క్స్ ఇన్‌స్పెక్టరు ఒక రైల్వే కంట్రాక్టరు వద్దనుంచి రు. 500 లంచం తీసుకున్నారు. సెంట్రల్ రైల్వేకు చెందిన ఒక అసిస్టెంటు ఇంజనీరు ఒక కంట్రాక్టరువద్దనుంచి రు. 600 లంచం తీసుకున్నారు. టెలిఫోను కనెక్షను ఇప్పించేందుకు ఒక వ్యక్తివద్దనుంచి టెలిఫోనుల సహాయసంఘం సభ్యుడొకరు రు. 200 లంచం పుచ్చుకున్నారు.

అఖిలభారత వైద్య మహాసభ కాకినాడలో 28న ప్రారంభం

కాకినాడ, డిసెంబరు 24 (పి.టి.ఐ) ఈ నెల 28వ ఇక్కడజరిగే 40వ అఖిలభారత వైద్యమహాసభకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. ఆరోగ్య వైద్యశాఖల మంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ మెడికల్ ఎగ్జిబిషన్ ప్రారంభిస్తారు. వైద్య మహాసభ సందర్భంలో ప్రచురితమైన సావనీర్ మహాకావ్యాలాయంతి శ్రీ తోట రామస్వామి ఆవిష్కరిస్తారు. వైద్యాధికారి సభకు రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టర్ శ్రీ ఎ.టి.యం. అబ్దుల్ ఖాదర్ ప్రారంభిస్తారు.

ఈ మహాసభకు దేశంలోని వివిధ ప్రాంతాలనుండి సుమారు 15 వందల మంది వైద్యులు ప్రతినిధులుగా హాజరు కాగలరని అంచనా వేస్తున్నారు.

తపాలా శాఖలో మోసపు కృత్యాల నివారణకు చర్యలు

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదికలో సూచనలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 (పిటిఐ)

తంతిపత్రాలా శాఖలో మోసపు కృత్యాలను అరికట్టడానికి కఠినమైన చర్యలు గైకొనవలసిందిగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ తంతిపత్రాల శాఖను కోరింది.

కమిటీ 18వ నివేదికను కమిటీ అధ్యక్షులు శ్రీ మోరార్జీ నేడు పార్లమెంటుకు సమర్పించారు. మనియార్డర్లపై కంట్రోలు పర్యవేక్షణలు, తనిఖీ విషయంలో ఇంతవరకు గైకొన్న చర్యలను మరింత కఠినతరం చేయవలసిందిగా కమిటీ, తంతిపత్రాల శాఖను కోరింది. 1962-63వ సంవత్సరంలో సుమారు 10 లక్షల 98 వేల రూపాయల ప్రజాధనం అపహరణకు సంబంధించిన 1274 కేసులు బయటపడ్డాయని కమిటీ నివేదికలో పేర్కొన్నారు.

రోజురోజుకు పెరుగుతున్న అవసరాలను ఎదుర్కొనడానికి వీలుగా టెలికమ్యూనికేషన్స్ కార్యాలయం అభివృద్ధి చేయడానికి యీవరకే నిధులు కేటాయించిన వివిధ పథకాలను వెంటనే అమలుపరచాలని తపాలా శాఖకు కమిటీ కోరింది నిధులు కేటాయించినప్పటికీ, పథకాల అమలులో ఒకటినుండి రెండేళ్ళదాకా సంవత్సరాల జాప్యం జరిగిన 27 కేసుల జాబితాను నివేదికలో పేర్కొన్నారు.

పార్లమెంటు అనుమతిలేకుండా 4 కోట్ల 14 లక్షల రూపాయలను వెచ్చించడంపట్ల కమిటీ అభ్యంతరం గైకొన్నది.

ప్రపంచ పరిణామాలపట్ల డీన్ రస్క్ సంతృప్తి

వాషింగ్టన్, డిసెంబర్ 24 రాయిటర్ అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్ పత్రికా ప్రతినిధులసమావేశంలో సంభాషిస్తూ, ప్రస్తుత ప్రపంచంలో "పోత్సాహం, అభయం, కృతజ్ఞతా భావవస్తున్నాయని అన్నారు.

దక్షిణ వియత్నామ్ కాంగోలలో పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదని. దీనివల్ల ప్రత్యేకశ్రద్ధ అవసరమని రస్క్ అన్నారు. దక్షిణ వియత్నామ్‌లోని క్లిష్టపరిస్థితినిగూర్చి ప్రస్తావిస్తూ దేశంలోని అన్నిశక్తుల మధ్యా ఐకమత్యం అవసరమని అన్నారు.

కాంగో సమస్యలో ఇతర దేశాలు జోక్యం కల్పించుకుని, విప్లవ కారులకు ఆయుధాలు సరఫరా చేయడంవల్ల ఆఫ్రికా ఖండంలో ప్రచ్ఛన్నయుద్ధం ప్రత్యక్షరీతి ప్రవేశించిందని రస్క్ హెచ్చరించారు.

ఆఫ్రికాదేశాల మధ్య కాంగో సమస్య అటోఇటో తేల్చే సమస్యగా పరిణమించగలదని అన్నారు.

అమెరికా-అరబ్ రిపబ్లిక్ దేశాల మధ్య సంబంధాలను గూర్చి ప్రస్తావిస్తూ గతవారంలో అమెరికా సివిల్ విమానాన్ని ఈజిప్టులో కూల్చివేయడాన్ని, కైరోలోని అమెరికా గ్రంథాలయాన్ని దగ్ధం చేయడాన్ని రస్క్ విమర్శించారు.

యు. ఎ.ఆర్. కు ఆహారధాన్యాలు సరఫరా ఒప్పందం గడువు యీ నెలాఖరితో పూర్తి అయినప్పుడు, తిరిగి ఆ ఒప్పందాన్ని పొడిగించగలరా అని ప్రశ్నించగా, ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు కొనసాగినపక్షంలో ఒప్పందం గడువును పొడిగించవచ్చునని రస్క్ సమాధానం చెప్పారు.

అమెరికా మిత్ర రాజ్యాలు శాంతి భద్రతలతో అభివృద్ధి చెందుతూన్నాయని. మిత్ర రాజ్యాల మధ్య పరిష్కారం కాని సమస్య అంటూ ఏ దైనా ఉన్నదంటే, అది పైప్రస్తావిత సమస్య మాత్రమేనని అయన అన్నారు.

పశ్చిమ రాజ్యాల పురోభివృద్ధిపట్ల ప్రాచ్యపశ్చిమ యూరోప్ దేశాలమధ్య సత్సంబంధాలు కొనసాగడంపట్ల రస్క్ హర్షం ప్రకటించారు.

ప్రపంచ వ్యవహారాలలో ఇదే క్రియాత్మకమైన అభివృద్ధి. దీని నిమిత్తం పరిశీలించి నిర్మాణాత్మకమైన వైఖరిని అవలంబించగలమని" అని రస్క్ అన్నారు.

దక్షిణ వియత్నామ్‌కు అమెరికా సహాయం నిలిపివేసే సూచన

దక్షిణ వియత్నామ్‌లో లక్ష్యం నెరవేరనిపక్షంలో, దక్షిణ వియత్నామ్‌కు కొన్ని రకాలైన అమెరికా సహాయాన్ని నిలిపివేయవలసి వస్తుందని డీన్ రస్క్ అన్నారు.

దక్షిణ వియత్నామ్‌లోని అమెరికా రాయబారి జనరల్ మాక్స్‌వెల్ టేలర్‌కు, రస్క్‌పూర్తి మద్దతును ప్రకటించారు.

కార్పొరేషన్ నిబంధనల ముసాయిదాపై చర్చ

ప్రత్యేక సమావేశం వచ్చేవెల రేపు తేదీకి వాయిదా

హైదరాబాద్, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

నేడు జరిగిన నగర మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశంలో సభ్యులు కార్పొరేషన్ నిబంధనల ముసాయిదాపై అసంపూర్ణమైనచర్చ జరిపి వచ్చేవెల రేపు తేదీ మధ్యాహ్నం 3 గంటలకు తిరిగి సమావేశం కావడానికి నిశ్చయిస్తూ సభను వాయిదా వేసారు.

కార్పొరేషన్ ప్రత్యేక సమావేశానికి మేయర్ శ్రీ శ్యామలరావు అధ్యక్షత వహించారు.

పైప్రకటన మార్కెట్టును క్రమబద్ధం చేసి అదుపు చేయడానికి, నిరర్థకవ్యాపారాలను నిమిత్తం వినియోగిస్తున్న అవరణలను అదుపులో వుంచడానికి, వాటిని పర్యవేక్షించడానికి, కార్పొరేషన్ హాల్ లోని పబ్లిక్ గ్యాలరీలలో వచ్చే ప్రేక్షకులకు ప్రవేశానుమతి పత్రాలను జారీచేయడానికి స్థాయీ సంఘ సభ్యులు సియామలానికి కార్పొరేషన్, స్థాయీ సంఘ సమావేశాలకు, సంస్థలు, సంఘాలు కార్పొరేషన్‌మంది గ్రాంటు యావంలో దిన సహాయం పొందడానికి దరాపొందించిన నిబంధన

మదురై సమీపంలో రైయిల్ ప్రమాదం: నలుగురి మృతి

ఇంజన్ సిబ్బందితో సహా 23 మందికి గాయాలు

మధురై, డిసెంబర్ 24 (పి.టి.ఐ.)

త్రివేండ్రంనుండి మద్రాస్‌కువస్తున్న ఎక్స్‌ప్రెస్ రైలుకు ఇక్కడి 22 మైళ్ళదూరంలోని వల్లపట్టి సమీపంలో సంభవించినప్రమాదంలో నలుగురు మరణించారు, మరి 23మంది గాయపడారు.

వర్షపు రైలు కట్టను కొట్టివేయడంతో పట్టాలు కుంగిపోయి యింజను కాలుగుపెట్టెలు బోల్తాపడినవి.

ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ యిద్దరు ఫైర్‌మన్ సురక్షితంగా ఉన్నారు.

వల్లపట్టినేషన్ నుండి బయలుదేరిన కొంచెం సేపటికి కాలుగైడు పొద్దు కుదివినట్టు అనిపించి కిటికీలో నుండిచూడగా కొన్ని రైలుపెట్టెలు పడిపోయి ఉన్నాయని అ్రైయిల్‌లోని ప్రయాణికుడొకరువర్ణించారు. మధురై నుండి కూడా రైయిల్ వేగం మధ్యస్థంగానే ఉన్నదని అయన పేర్కొన్నారు.

అదే రైయిల్‌లో వస్తున్న మిలటరీ అధికారి పడిపోయిన పెట్టెలవద్దకు వెళ్ళి కాటలో చిక్కుపడినవారిని కిటికీలో నుండి వెలికితీశారు. రైల్వే మెయిల్ సర్వీస్ సిబ్బందికూడాప్రయాణీకులకు సహాయం చేశారు.

సురక్షితమైన 80 మైళ్ళ వేగం పరిమితిలోపలనే కాను రైయిల్ నడపాలనీ అధికమితిని దాటితేంటే ప్రమాదం మరింతకాఠిణ్యంగా పరిణమించి ఉండేదని డ్రైవర్ పిటిఐకి తెలిపారు. రైయిల్ కుదుపులు వచ్చిన వెంటనే కాను ముమ్మారు బ్రేక్ వేసి అపినట్టు కూడా డ్రైవర్ పేర్కొన్నారు. డ్రైవర్‌కు కాలిమీద రెండు పగుళ్ళు యాయి. భార్యపై దెబ్బలు తగిలాయి.

రాత్రి 12 గంటలకు గాయపడిన ప్రయాణీకులను వైద్య సహాయంతో వచ్చిన రైయిల్ కుచేర్చి, వాళ్ళకు చికిత్స చేశారు. రెండవ తరగతి పెట్టె మధ్యలో ఒక ప్రయాణీకుని మృతదేహం కనిపించింది.

మరి మూడు మృత్యుదేహాలు నేడు ప్రమాదం స్థలంలో బయటపడినవి. మృతగ్రస్తుల సంఖ్య 23 అని నేడు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ప్రమాద ప్రాంతంలోని పరదేశీటిలో కొట్టుకుపోయిన ప్రయాణీకుల కొరకు అన్వేషణ జరుగుతున్నది.

మేనేజింగ్ ఏజెన్సీల పద్ధతికి కొత్త కంపెనీల విముఖత

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 (పి.టి.ఐ.)

1963-64 సంవత్సరంలో రిజిస్టరయిన కొత్త కంపెనీలలో కూడా చాలా భాగం మేనేజింగ్ ఏజన్సీ పద్ధతికి విముఖంగా ఉన్నాయి.

మొత్తం 1227 కొత్త కంపెనీలు రిజిస్టర్ కాగా అందులో 20 కంపెనీలు మాత్రమే మేనేజింగ్ ఏజన్సీలను నియమించుకున్నాయి.

నేడు రాజ్యసభలో ఆర్థిక మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి సమర్పించిన కంపెనీ పరిపాలనా వివరాల నివేదికలో పై విషయం పేర్కొన్నారు. 1227 కొత్త కంపెనీల పెట్టుబడి రు40 కోట్ల రూపాయలు.

దేశంలో ఇప్పుడున్న 26002 కంపెనీలలో 1455 కంపెనీలు మేనేజింగ్ ఏజన్సీ పద్ధతిని అనుసరిస్తున్నాయి.

తూర్పు గోదావరి జిల్లా మత్స్య కేంద్రాలలో విదేశ చేపల పెంపకం

హైదరాబాదు, డిసెంబర్ 24 (పిటిఐ)

కాకినాడ మండి తెచ్చిన కొత్తరకం చేపలను తూర్పు గోదావరి జిల్లాలోని ప్రభుత్వ మత్స్య కేంద్రాలలో ప్రవేశపెట్టారు. ఈ చేపలు బంగారంరంగులో వున్న కారణాన స్థానిక జాలర్లు దీనికి బంగారు తీగెలు అని పేరుపెట్టారు. ఈ కొత్త చేప శీఘ్రగతిని అభివృద్ధి చెందే రకానికి చెందినదనీ, ఇది కాప్పు కాయ్యాత్రంగా అభివృద్ధి చెందగలదనీ మత్స్య శాఖాధికారులు తెలిపారు పిల్ల చేప పిల్లలను కాస్టోంలోని ఇతర ప్రాంతాలకు పంపిణీ చేయడానికి మత్స్యశాఖ చర్యలు తీసుకొంటున్నది.

సముద్రపుటలల నుండి విద్యుదుత్పాదనకు అవకాశాలు

డాక్టర్ కె. యల్. రావు వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 (పి.టి.ఐ.)

పశ్చిమ కొస్తాలోని భావనగర సమీపంలో సముద్రపుటలలనుండి విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు పరిశీలనలు కలవని కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. యల్. రావు నేడు ఇక్కడ వెల్లడించారు.

సముద్రపు కెరటాలు పడడంగుండ ఎత్తుకు లేచే చోట విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు అవకాశాలు కలవని డాక్టర్ రావు అన్నారు.

కాంగో తిరుగుబాటు దారులకు ఆయుధసరఫరాకు నాసర్ హామీ

లండన్, డిసెంబర్ 24 రాయిటర్

"కాంగో సామ్రాజ్యవాద వ్యతిరేక కాంగోకు ఆయుధాలు పంపించిన విషయం మేము దాచాలనో వడంలేదు. ఘంటాపథంగా ప్రకటిస్తున్నాం ముందుకూడా అయుధాలుపంపగలం"అని ప్రెసిడెంట్ నాసర్ నిన్న పోర్ట్ సయీద్‌లో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు కైరో రేడియో ఈ ప్రసంగాన్ని ప్రసారం చేసింది సూయెజ్‌పోరాటం అనంతరం బిటన్, ఫ్రాన్స్ సైనికులు ఈజిప్టు నుండి నిష్క్రమించిన రోజుప్రారంభంగా పోర్టుసయీద్‌లో ఈ బహిరంగసభ జరిగింది.

స్టాన్‌విల్ వ్యవహారాలలో విదేశాల అక్రమ జోక్యాన్ని ఆయన మాయజేశారు విదేశాల దురాక్రమణ యత్నంతో పోరాడారు.

1956వ సంవత్సరంలో బిటన్, ఫ్రాన్సులు కలిసి మాయజేసిన దురాక్రమణ జరిపిన 1964 సంవత్సరంలో బెల్జియం-అమెరికాలు కలిసి దురాక్రమణ చేశాయని ఆయనఅన్నారు

అమెరికను, బెల్జియన్ అధీపత్యం సారం పోంబే కాంగో ప్రధానిపదవి కట్టబెట్టడం జరిగిందని కూడా నాసర్ అన్నారు.

అమెరికాతో ఈ జిప్సుకుగల సంబంధాలనుగురించి ప్రస్తావిస్తూ గత మంగళవారం నాడే అమెరికా రాయబారి తమ సరఫరాలాభ మంత్రిని కలుసుకొని సరఫరాలలో వర్తిస్తున్న ప్రతిష్టంభనను గురించి చర్చించారని, కాను తమ ప్రాంతం స్వాతంత్ర్యాన్ని మూడు నాలుగు కోట్ల పౌండ్లకు అమ్ముకోదలచుకోలేదని నాసర్ స్పష్టీకరించారు.

"మాకు ఫ్యాక్టరీలు కావాలి. పారిశ్రామిక అభ్యున్నతిని సాధించాలన్న సంకల్పం మాకూ ఉంది. మా దేశంలో పరిశ్రమల అభివృద్ధికై 15 కోట్ల 20 లక్ష పౌండ్లు పెట్టబడి పెట్టాం వచ్చే సంవత్సరం 20 కోట్ల మేరకు పెట్టుబడిని పెంచించ సంకల్పించాం. అణ్వస్త్రనిమాణం కంటాతిమాది, వందకోట్లకు కూడా మా స్వాతంత్ర్యాన్ని ఇతరుల చేతులలో పెట్టి చేతులు చాచ్యాన్ని కొని తెచ్చుకోజాలం"- అని నాసర్ ప్రకటించారు.

అమెరికా ఏ వస్తువుల సరఫరా కూడా చేయదని ఆ దేశపు రాయబారి బెదరించినా ఈజిప్టు ప్రజలు లొంగలేదని ఆయన అన్నారు పోలిసు విప్లవ అత్యంత ప్రజా శ్రేయస్సే కాని పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చడం కాదని నాసర్ స్పష్టపరచారు.

సాలుకి 50 వేలు గిరాకీగల కార్ల ఉత్పత్తి అవకాశాల పరిశీలన

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 పిటిఐ

సాలుకి 50 వేల కార్ల అమ్మకంగల ఒక కొత్త రకం కారు ఉత్పత్తి గిట్టుబాటు అవుతుందా అనే విషయంపై ప్రభుత్వం పరిశీలన జరుపుతుంది.

కారుల ధర ఉత్పత్తి అమ్మకంపై లోక్‌సభలో చర్చకు సమాధానమిస్తూ పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ టి.ఎన్. సింగ్ యీ విషయాన్ని చెప్పారు.

సాలుకు 50 వేలచొప్పున అమ్మకమయ్యేకారుకు లభించే లాభపరిధులలో ఎక్కువ గిరాకి ఉండవచ్చునని శ్రీ సింగ్ అన్నారు.

దేశంలో కారుల ధర చాలా ఎక్కువగా ఉన్నదని, గత రెండు రోజుల చర్చలో సభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయంతో మంత్రి ఏకీభవించారు సామాన్యమానవునికి అందుబాటులో ఉండే ఒక కారును ఉత్పత్తి చేయవలసిన అవశ్యకతను కూడా ఆయన అంగీకరించారు.

నిర్మాణ వ్యయాన్ని తగ్గించడానికి గాను అన్నిరకాల కారుల ధరలపై విడిభాగాల ఉత్పత్తిని గూర్చి పరిశీలన జరుపుతున్నట్టు మంత్రి తెలియచేశారు.

కారుల ధరపై పన్నుల భారాన్ని గూర్చి ప్రస్తావిస్తూ అధిక ఆదాయ వర్గాలవారు ఎంతభారం భరించగలరనే విషయం ఆర్థిక మంత్రికి బాగా తెలుసునని శ్రీ సింగ్ అన్నారు.

కారుల పరిశ్రమకు సమృద్ధిగా విదేశీ మారకద్రవ్యాన్ని కేటాయించలేదనే ఆరోపణ"వ్యాయసమతిమైనది"కాదని శ్రీ సింగ్ అన్నారు. మూడవ ప్రణాళికలో కారులు పెట్టబడికి 4 కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని కేటాయించినట్టు మంత్రి చెప్పారు

కొంతమంది వ్యక్తుల వత్తిడివల్ల చిన్న కార్ల నిర్మాణ పథకాన్ని ప్రభుత్వం ముట్టలో పెట్టిందని చెప్పడం పూర్తిగాపొరపాటని యీ విషయంలో ప్రభుత్వం వత్తిడికి లొంగలేదనీ కాను సభ్యులకు హామీ యీయగలననిమంత్రి అన్నారు. చిన్న కారుల నిర్మాణం పథకాన్ని మూడవ ప్రణాళికలో చేర్చలేదనీ, ప్రాధాన్యాల సమస్య ఉన్నదనీ, చిన్నకార్ల నిర్మాణం కన్నా, ట్రాక్టర్లు బస్సులు, ట్రక్కుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం యివ్వాలని శ్రీ సింగ్ అన్నారు.

త్వరలో కాంగ్రెస్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ విలీనీకరణ

శ్రీ కామరాజ్ ప్రకటన

మదరాస్, డిసెంబర్ 23 (పిటిఐ)

జమ్మూ-కశ్మీర్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ పార్టీతో త్వరలో విలీనం కాగలదని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేడిక్కడ చెప్పారు.

కాశ్మీర్ ప్రధాని శ్రీ సాదిక్ తనతో ఈ విషయాన్ని గూర్చి ఇదివరకే చర్చించారని శ్రీ కామరాజ్ చెప్పారు. జనవరిలో దుర్గాపూర్‌లో జరగబోయే కాంగ్రెస్ మహాసభలలో ఈ విలీనీకరణను గూర్చి ప్రకటిస్తారా అనే విషయాన్ని కాను ధృవీకరించలేదని. విలీనీకరణను గూర్చి ప్రకటించడానికి ఒక తేదీని నిర్ణయించవలసిన నేషనల్ కాన్ఫరెన్సేనని శ్రీ కామరాజ్ అన్నారు.

బీహార్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీనుండి మండల్ సస్పెన్షన్

పాట్నా, డిసెంబర్ 24 (పిటిఐ)

బీహార్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నన్ను ఇక్కడ అత్యవసరంగా సమావేశమై బీహార్ అసెంబ్లీ సభ్యుడు శ్రీ బిందేశ్వరి ప్రసాద్ మండల్‌ను, పార్టీకి వ్యతిరేకంగా ప్రవర్తించినందుకు పార్టీనుండి సస్పెండ్ చేస్తూ, ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

శ్రీ మండల్‌ను పార్టీనుండి బహిష్కరించవలసిందిగా కాంగ్రెస్ అధిష్టాన వర్గానికి విన్నవించాలని తీర్మానం పేర్కొంది

లాఠీచార్జీలో గాయపడిన పాక్ పార్లమెంటు సభ్యుని విషమస్థితి

ఢాకా, డిసెంబర్ 24 (పి.టి.ఐ.)

గత మంగళవారంనాడు ఢాకా పాహీలో అయూబ్ ఖాన్‌కు వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనల సందర్భంగా లాఠీ చార్జీలో గాయపడిన పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ సభ్యుడు హుసేన్ మన్సూర్ ఇంకా మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది.

ఆ నాటి లాఠీచార్జీ ఫలితంగా అనేక మంది వ్యాయవాదులు, విద్యార్థులతో సహా వంద కెక్కువ మంది గాయపడినట్టు స్థానిక పత్రికా వార్తలనుబట్టి తెలుస్తున్నది.

విజయవాడలో 6200 మంది రైల్వే సిబ్బందికి గృహవసతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 24

విజయవాడ డివిజన్‌లో పనిచేస్తున్న 20 418 మంది రైల్వేశాఖ సిబ్బందిలో 6219 మందికి గృహవసతిని కల్పించినట్టు రైల్వేశాఖ స్టేటుమంత్రి డాక్టర్ ఆర్. ఎస్. సింగ్ లోక్‌సభలో శ్రీ బొల్లా వెంకయ్యకు (ఎ పి) లిఖిత పూర్వక సమాధానం ఇస్తూ చెప్పారు

ఉద్యోగులనియామకం విధానంలో మార్పు

సోషలిస్ట్ లక్ష్యాల సాధనకు అనుగుణమైన పద్ధతిలో జరగాలని లోక్‌సభలో సూచనలు

న్యూఢిల్లీ డిసెంబర్ 24 యు. యన్. ఐ.

దేశ సోషలిస్టులక్ష్యాల సాధనకు అనుగుణంగా ఉండేటట్టు పరిపాలనా యంత్రాంగానికి సిబ్బందినియామకం జరగాలని నేడు లోక్‌సభలో పలువురు కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్షసభ్యులు కూడా సూచించారు

కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివేదికపై చర్చజరిపిన సందర్భంలో పై సూచనలు చేశారు.

స్వాతంత్ర్యంవచ్చి పదిహేను సంవత్సరాలు గడచినప్పటికీ కార్యాలయ మహారాణి కాలంనాటి మనస్తత్వం కొందరు ఉద్యోగులను వదలడంలేదని ఈ ధోరణి స్వస్తి చెప్పాలని శ్రీ వి. థూర్ కాంగ్రెస్ అన్నారు.

కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగులను నియమించే విధానాన్ని పరిశీలించవలసిన ఒక కమిషన్‌ను నియమించాలనీ, కమిషన్‌తగు సంస్కరణలు మార్చాలనీ శ్రీ కక్కర్ సూచించారు

1962 ఏప్రిల్ నుండి 1965 మార్చిలోగా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సిఫార్సులంతటికు 27000 సంవత్సరాలలో నివేదించడమైనదనీ, అందులో ఒకేఒక సంవత్సరంలో తప్పించి మిగతా అన్ని సందర్భాలలోనూ కమిషన్ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించినదనీ హోమ్ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ జె మక్ లాల్ హాథీ నివేదికలను సమర్పిస్తూ అన్నారు. దీనినిబట్టి ప్రభుత్వం కమిషన్‌కు ఇచ్చిన ప్రాధాన్యాన్ని అర్థం చేసుకోవచ్చునని అయన అన్నారు. ఇటీవల కొన్ని సంవత్సరాలుగా పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు అధికారం పెరిగినదని అయన అన్నారు.

జగిత్యాల ప్రాథమిక పాఠశాలకు విరాళం

జగిత్యాల, డిసెంబర్ 24

శ్రీ కాసం చంద్రయ్యశాస్త్రి మాతృగృహ వివాహ సందర్భంలో స్థానిక ప్రాథమిక పాఠశాలకు ఒక "పైప్ వెల్" మిషన్, విద్యార్థులకు రు.150లు విలువగల బహుమతులు విరాళంగా ఇచ్చారు.

పాఠశాలాధికారులు ప్రత్యేక సమావేశం జరిపి సాదర ప్రముఖుల ఉపన్యాసకు కృతజ్ఞతలు చెల్లిస్తూ, పాఠశాలాభివృద్ధికి కారు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్‌వర్క్స్ శాఖ

టెండర్ నోటీస్

దిగువ పేర్కొనబడిన పనికై రిజిష్టరైన ఎలెక్ట్రికల్ కంట్రాక్టర్ల నుండి మరియు పేర్కొనబడిన సంస్థలనుండి సీలుచేయబడిన టెండర్లను 20-1-1965 నేడి పాయంత్రము 4.00 గంటలకు స్వీకరింపబడును. మరియు దిగువ తంతకము చేసిన అధికారిచే అదేరోజు పాయంకాలము 4.30కు తెరువబడును.

పనిపేరు	ధరావతు మొత్తము	టెండరు పత్రముల ఖరీదు	కంట్రాక్టు విధానము	పనిపూర్తి చేయవలసిన కాలము
న్యూ నేవల్ హాస్టల్ అండ్ న్యూ మ్యూజియము బిల్డింగు యొక్క బేస్‌మెంట్ ఫ్లోరు గౌండు ఫ్లోరుకు ఎలెక్ట్రికల్ ఫిటింగ్ చేయుట హైదరాబాద్	రు. 400-00	రూ. 5-10 లు	పీస్ తర్కు	పనిచేసిన తేదీ నుండి 12 నెలలు

1) టెండరు పత్రములు, షెడ్యూలు, మొదలగునవి 8-1-1965 నుండి 18-1-1965 వరకు పై పేర్కొన్న పత్రముల ఖరీదుకు రూపమున ఎలెక్ట్రికల్ ఇంజనీరు (జనరల్) హైదరాబాదువారి పేర డిమాండ్ డ్రాఫ్టు దానిని దిగువ పంతకము చేసిన వారి కార్యాలయములో చార్జీలు చెల్లించి పొందవచ్చును.

2) టెండరు పత్రముల కొరకు దరఖాస్తులు పెట్టుకొనుటకు అంతకు తేదీ తర్వాత పొడిగింపబడ్డ గా చెల్లదు చేయరు.

(యం. రామమాధవరావు)
మానేజింగ్ ఇంజనీరు
పి.డబ్ల్యు.డి హెడ్ క్వార్టర్ సర్కిల్ హైదరాబాదు

నోటీసు

ఇందుమూలముగ నోటీసు ఇచ్చునది ఏమనగా రిగుబలెట్టినప్పట్లో పర్వరచ అతికున్న కంపెనీయొక్క వాటి పేరుకు "కాకి కెడి" అనుపదము గాని పేర్కొనుట పరిమిత బాధ్యత లిమిటెడ్ అనునిబంధనగల కంపెనీగా రిజిస్టరు చేయబడినదని ఆశించు కై పెట్టుట 1956 కంపెనీల అక్టుయొక్క 24 క సెక్షను అనుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు దరఖాస్తులు పంపబడినవి.

1. తిరుపతి భాటి మరియు విలేజిఇండస్ట్రీస్ అసోసియేషన్, తిరుపతి పోస్టు అత్యధికులు శాంతుహాబాదీ నగరు, జిల్లా.

ఈ కంపెనీ ప్రధానలక్ష్యములు దిగువ తెలుపబడినవి.-

1. ఈ ప్రాంతములో పోషణిస్తున్న కుటీర పరిశ్రమలు ప్రోత్సహించుటకు ఉద్దేశ్యము తోడ్పాటు తగిన ప్రోత్సాహం వర్తరచి అభివృద్ధిపరుచుటకు మరియు ఎటి కార్యకలాపములలో అధిక పద్ధతులలో పాల్గొనుటకు ప్రోత్సాహ వ్యవస్థీకరణ చేయుటవల్ల ఆరోగ్య పరిస్థితులు మెరుగుపరచి పరిశ్రమలకు ప్రోత్సాహం కలిగించి పరిశ్రమలు ప్రారంభించుటకు ఆర్థిక సహాయం అందించి గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పించుట ఆర్థిక పరిస్థితి మెరుగుపరచుట మరియు ఇతర ఉద్దేశ్యములు పరిశ్రమలు ప్రోత్సాహించుట.

2. కంపెట్టబడిన ఈ కంపెనీలు మొత్తం అండ్ అర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని పైన యివ్వబడిన అడ్రసువద్ద చూచుకొనవచ్చును.

3. ఇందుమూలమున నోటీసు యిచ్చుటకు మరియు ఈదరఖాస్తులకు ఆక్షేపణలేమైనా గలిగియున్నట్లయితే, ఫారం 5 పెనె, లెక్కార్పొరేషన్ గాని అటి ఆక్షేపణలను ఈ నోటీసు ప్రచురణ తేదీ నుంచి 30వ దినములోపల డిప్యూటీ కార్యదర్శి ప్రభుత్వ పారిశ్రామికశాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్ అడ్రసుకు ఉత్తరం వ్రాయుట ద్వారా ప్రభుత్వమునకు తెలియ చేయవచ్చును.

దరఖాస్తుదారుల పేరు:-

కొలుకదురు వెంకటరెడ్డి, తిరేరు (రోడ్డు) అత్తకూరు (తాలూకా) సుబాబాద్ నగరి (జిల్లా)

(R 1489)

శాశ్వత నిర్మాణం

ప్రపంచ వింతలలో ఏడవదయిన ఈజిప్టు దేశపు గ్రహాండమైన పిరమిడ్లు 5000 సంవత్సరాలకు మించికూడా నుండిపోయాయి. ఎందుకంటే శాశ్వతంగా ఉండేటట్లు నిర్మించబడినవే కారణం

శాశ్వతంగా పునర్నిర్మించబడినవి

ఏమగుమార్కు రీబిల్ట్ టైర్లు, ఇతర రీబిల్ట్ టైర్లు నిర్మించడం కూడా విశేషాలం మన్నే విధంగా శాస్త్రీయంగా తయారు చేయబడినవి.

ఏనుగు మార్కు రీబిల్టు టైర్లు

డెక్కన్ టైర్ రీట్రేడింగ్ కం.

హోల్‌సేల్ నెం. 123, రాజీగంజ్, సికింద్రాబాద్ ఫోన్: 72677, 72733.

96 తంతి : TYRETREADS.

ఆకాశవాణి

శనివారం 26-12-1964

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ 6-30 మ ప్రభాతం. కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని: విజయవాడ మండి 8కే) 6-55 మా క్రమముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 పంట కార్యక్రమం (భక్తి పాటలు) 7-30 లాల్గుడి జయరామన్: వయొలిన్ 7-45 ఖయ్యాలీ బాట్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 విజయవాడ వరకు 8-30 విజయవాడ వరకు 9-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 రేడియో కళాశాల 1-30 స్వరవల్లరి: నిలయ విద్వాంసులు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. 2-10 ఉర్దూలో వార్తలు 2-20 చహాల్ పహాల్: ఉర్దూలో కార్యక్రమము 2-55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు: ఉర్దూ 3-00 కన్నడ శ్రోతలకు 3-15 మరాఠీ శ్రోతలకు 3-30 బాలానందం 4-00 ప్రసార సమాప్తి.

సా: 6-00 ప్రాంతీయ ప్రసారములు 6-05 ఆంధ్రీయ వార్తలు 6-15 ప్రసక్తాంశం 6-20 హైదరాబాద్ టి వరకు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ టి వరకు 8-45 ఈనాటి పాట 8-50 విరామ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ మండి 8లే) 11-05 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి. నగరమున.

హైదరాబాద్-బి

కడప

[illegible] మీ (1180 కిలో సై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలో సై)

[illegible] 1-00 మండి సా: 9-30 వరకు

[illegible] మీ (3355 కిలో సై)

హైదరాబాద్ మాత్రమే)

[illegible] 6-30 హైదరాబాద్ [illegible] ప్రసార సమాప్తి.

[illegible].12 మీ (4990 కిలో సై)

[illegible]-00 హైదరాబాద్ ఎ వరకు 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలో సై)

(హైదరాబాద్ మాత్రమే)

మ: 12-30 హైదరాబాద్ ఎ వరకు 2-09 డి. సీతాలక్ష్మి 2-10 లలిత సంగీతం 2-30 మంచాలజగన్నాథరావు: వీణ 3-30 హైదరాబాద్ ఎ వరకు 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలో సై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వరకు 6-20 గ్రామ స్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సంగీతోత్సవం (మద్రాస్ మండి 8లే) 8-55 హైదరాబాద్ ఎ వరకు 9-15 ఆకవద గేయాలు 9-30 హైదరాబాద్ ఎ వరకు 11-05 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి. నగరమున.

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ 6-30 సుప్రభాతం. ప్రసార వివరాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం 6-55 మా క్రమముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శకుణ 7-30 వాద్య బృందము 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 ప్రాంతీయ 8-30 శ్రీ రంగం గోపాలరత్నం 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు మండి 8లే) 1-00 రేడియో కళాశాల (హైదరాబాద్ మండి 8లే) 1-30 వార్తలు: వ్యాఖ్యలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. 2-00 ప్రసారసమాప్తి.

సా: 6-00 ప్రాంతీయ ప్రసారములు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రసక్తాంశం (హైదరాబాద్ మండి 8లే) 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సంగీతోత్సవం (మద్రాస్ మండి 8లే) 8-45 లలిత సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-25 విరామసంగీతం 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ మండి8లే) 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి. నగరమున.



తాజా టీ
పరిమళమైన టీ
ఉత్తమ టీ

టాటా-ఫిన్లే టీ

సాటిలేని టీ!

* తాజాగా వుంచుటకు టాటా-ఫిన్లే టీని ప్రత్యేకమైన ప్యాకింగ్‌లో సురక్షితముగా భద్రపరచుతారు.

* అతి సున్నితమైన పరిమళమిచ్చుటకు కావలసిన కోమలమైన ఆకులను మొగ్గలనే టాటా-ఫిన్లే టీలో ఉపయోగిస్తారు.

* టాటా-ఫిన్లే టీ మిశ్రణ (బ్లెండింగ్) అతి నిపుణతతో చేస్తారు. కనుకనే ఈ టీ చిక్కగా, రుచికరంగా వుంటుంది.

టాటా-ఫిన్లే టీ త్రాగండి; ఆనందము అందుకోండి!

ఈ క్రింది రకాలలోను ప్యాకింగ్‌లోను టాటా-ఫిన్లే టీ దొరకుతుంది.
ప్రెస్డ్ కార్టరింగ్
లంచ్ లీఫ్ టీ
మిలాన్ లీఫ్ టీ
బహదూర్ డస్ట్ టీ
ఫాన్ డస్ట్ టీ



సిద్ధవటం కోటలో కడపజిల్లా జైలు నెలకొల్పే సూచన

(ఆంధ్రభూమి విలేకరి)

కడప, డిసెంబర్ 24

కడప పట్టణానికి దాదాపు 12 మైళ్ల దూరంలోఉన్న సిద్ధవటానికి ఈనెల 21న రాష్ట్ర జైళ్లు వ్యాయశాఖమంత్రి శ్రీ వి. వి. రంగారావు అయనవెంట రెవిన్యూ అదనపుజిల్లా కలెక్టరు శ్రీ వి. సుందరేశన్ వచ్చారు. కడపజిల్లాకు చెందిన ఖైదీలను రాజమండ్రి గాని లేక హైదరాబాద్ సెంట్రల్ జైలుకుగాని పంపడంద్వారా అయ్యే వ్యయాన్ని తగ్గించటానికి, నిర్ధవటంవద్ద 400 మంది ఖైదీలను ఉంచటానికి అనుకూలమైన జిల్లా జైలును నెలకొల్పాలనే అభిప్రాయంతో పరిశీలన చేశారు. ప్రతి జిల్లాలోను ఒక జిల్లా జైలును నెలకొల్పాలని ప్రభుత్వం భావించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత విధానాన్ని అనుసరించి, కోర్టులలో ఉన్న ఖైదీలను, ఒక నెలలోపు శిక్షను అనుభవించే ఖైదీలను సబ్ జైళ్లలో ఉంచుతున్నారు.

వ్యయాన్ని తగ్గించటానికిమాత్రమే గాక, సబ్ జైళ్లలో ఖైదీల సంఖ్యను తగ్గించాలనే సంకల్పంతో ప్రభుత్వం జిల్లా జైళ్లను నెలకొల్పాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

సిద్ధవటంకోటనుకడపకిచేసినజైళ్లశాఖ మంత్రి శ్రీ వి. వి. రంగారావు జైళ్ల శాఖ అదనపు ఇన్స్పెక్టర్ జనరల్, కడపజిల్లా కలెక్టరు శ్రీ వి సుందరేశన్ వచ్చారు. కడపజిల్లాకుచెందిన ఖైదీలను రాజమండ్రి గాని లేక హైదరాబాద్ సెంట్రల్ జైలుకుగాని పంపడంద్వారా అయ్యే వ్యయాన్ని తగ్గించటానికి, నిర్ధవటంవద్ద 400 మంది ఖైదీలను ఉంచటానికి అనుకూలమైన జిల్లా జైలును నెలకొల్పాలనే అభిప్రాయంతో పరిశీలన చేశారు. ప్రతి జిల్లాలోను ఒక జిల్లా జైలును నెలకొల్పాలని ప్రభుత్వం భావించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత విధానాన్ని అనుసరించి, కోర్టులలో ఉన్న ఖైదీలను, ఒక నెలలోపు శిక్షను అనుభవించే ఖైదీలను సబ్ జైళ్లలో ఉంచుతున్నారు.

వ్యయాన్ని తగ్గించటానికిమాత్రమే గాక, సబ్ జైళ్లలో ఖైదీల సంఖ్యను తగ్గించాలనే సంకల్పంతో ప్రభుత్వం జిల్లా జైళ్లను నెలకొల్పాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత విధానాన్ని అనుసరించి, 1వారంలో ఉన్న ఖైదీలను, ఒక నెలలోపు శిక్షను అనుభవించే ఖైదీలను సబ్ జైళ్లలో ఉంచుతున్నారు.

దక్షిణాఫ్రికా జాతి వివక్ష విధానంపై బ్రిటిష్ మంత్రి విమర్శ

లండన్, డిసెంబర్ 24 (యూపి)

దక్షిణాఫ్రికా తన జాతివివక్షతా విధానాన్ని కొనసాగించిన పక్షంలో చివరకు ఆంక్షలు విధించడం తప్పనిసరి అవుతుందని బ్రిటిష్ మంత్రి లార్డ్ కార్డన్ గత రాత్రి అన్నారు.

విదేశ వ్యవహారాలపై బ్రిటిష్ ఎగువ సభలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

జాతి సంఘర్షణ ప్రపంచంలో మిక్కిలి ప్రమాదకరమైనదని ఈ ప్రమాదాన్ని గుర్తించకుండా ఎవ్వరూ ఉండలేరని ఆయన అన్నారు.

ఎడపల్లి సమితి ఉపాధ్యాయుల సంఘం ఎన్నికలు

ఎడపల్లి, డిసెంబర్ 24

ఎడపల్లి మిడి ఉపాధ్యాయ సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం ఈ నెల 24వ తేదీన ఉన్నత పాఠశాలలో శ్రీ రాజమౌళి అధ్యక్షతన క్రింద జరిగింది. కార్యదర్శి వార్షిక నివేదికను సమర్పించారు.

దీనిపై పేర్కొనినవారు కార్యవర్గ సభ్యులుగ ఎన్నికైనారు. అధ్యక్షుడు శ్రీ భూమణం, ఉపాధ్యక్షుడు శ్రీ విరంగారావు, కార్యదర్శి: శ్రీ బి లింగాద్రి కోశాధికారి: శ్రీ వెంకట నర్సయ్య.

ఈ సందర్భంలో బోధన ఉపాధ్యాయ సమితి, ఎడపల్లి సమితిలో విలీనమై నందుకు శ్రీ వి. బాలయ్యహర్షం వెలిబుచ్చారు.

మంత్రి నరసింహారావు ఒకటిమిట పందార్పణ

కర్నూలు జిల్లా దాదాపు 6 మైళ్ళ దూరంలోఉన్న సిద్ధవటానికి ఆదివారం రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు విచ్చేసారు. కోదండ రామస్వామి దేవాలయానికి మంత్రి దేవాలయమర్యాదలతో స్వాగతంచెప్పారు.

తిరుపతిలోని కేంద్ర సంస్కృత స్థూలకు స్థలం కేటాయింపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 24

తిరుపతి-తిరుమలలో దేవస్థానం వారు తిరుపతిలో కేంద్ర సంస్కృత విద్యాలయానికి 26.31 ఎకరాల భూమి కేటాయించారు అదనపు స్థలాలకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతోనూ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంవారితోనూ సంప్రదింపులు సాగుతున్నాయి. ఈ విషయంలో త్వరలో నిర్ణయాలు త్వరలో జరుగగలవని కేంద్రప్రభుత్వం ఆశిస్తున్నది. కేంద్ర విద్యా ఉపమంత్రి శ్రీ శక్తిదర్పణ్ లోక్‌సభలో శ్రీ కొల్లా వెంకయ్య ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో పై విషయాలను వెల్లడించారు.

భిక్కనూర్‌లో ఉపాధ్యాయుల సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

భిక్కనూర్, డిసెంబర్ 24

ఇటీవల ఉపాధ్యాయుల సమావేశం శ్రీ బిస్వాపూర్ అధ్యక్షతన స్థానిక పాఠశాలల్లో జరిగింది చిత్రప్రదర్శన పరోపయోగంతో ప్రస్తుత విద్యా విధానంవల్ల కలుగుతున్న లాభనష్టములను శ్రీ ఎం. డి హిందీ భాషలో వివరిస్తూ ప్రసంగించారు. శ్రీ బి రామచంద్రం వందన సమర్పణ చేశారు.

ఈనెల 29వ తేదీన భూభౌతిక శాస్త్రసంఘ వార్షిక సమావేశం

హైదరాబాద్, డిసెంబర్ 24 (పిటిఐ)

భూభౌతిక శాస్త్రసంఘం ద్వితీయ వార్షికోత్సవం ఈనెల 29న తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఉస్మానియా యూనివర్సిటీ భూతత్వశాస్త్ర శాఖలో జరుగుతుంది.

కేంద్ర విద్యుచ్ఛక్తి నీటివనరుల శాఖా మంత్రి డా కె ఎల్ రావు సమావేశానికి ముఖ్యతిథిగా హాజరవుతారు. డా. కె. ఆర్ రామనాథం అధ్యక్షోపన్యాసం చేస్తారు.

దయాప్రకాశ్ ప్రకటనపై పార్లమెంటు సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 (పి టి.ఐ)

జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రవిలీనాన్ని రద్దుచేస్తూ జారీచేసిన ఉత్తర్వును విమర్శిస్తూ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఒక ప్రకటన చేయడంపట్ల 12మంది పార్లమెంటు సభ్యులు విచారం ప్రకటించారు.

భారతదేశంలో కాశ్మీర్ ఇంకా చేరలేదనే భావనకాదు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రకటనలో ప్రతిధ్వనించడంపట్ల పార్లమెంట్ సభ్యులు తమ వియుక్తప్రకటనలో విచారం వ్యక్తపరిచారు. భద్రతా మండలిలో కాశ్మీర్ సమస్యను సజీవంగా ఉంచడానికి పశ్చిమ రాజ్యాలకు యిట్టి ప్రకటనలు ఉపకరించగలవని అన్నారు.

కాశ్మీర్‌లోని జాతీయ వ్యతిరేకశక్తులకు కూడా యీ ప్రకటన ఉపకరించగలదని తమ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ హెచ్. వి. కామత్, ఆచార్య హిరేన్ ముఖర్జీ శ్రీ ఎస్. వి. ఘట్టా శ్రీ పీలూ మోదీ, శ్రీ అల్వారిస్, డాక్టర్ ఎస్. ఎస్. అనే ప్రభృతులు యీ సంయుక్త ప్రకటనపై సంతకాలు చేశారు.

కాశ్మీర్‌లో ప్రేమచ్ఛగా ఎన్నికలు జరిగిన తరువాత షేక్ అబ్దుల్లా నాయకత్వంలో ప్రత్యేకప్రభుత్వంగఏర్పాటైన భారతదేశంలో కాశ్మీర్ ను విలీనం చేస్తూ ఆమోదించడంవల్ల దానికి పవిత్రత కలిగిందనే సత్యాన్ని, షేక్ అబ్దుల్లా యే యీ తీర్మానాన్ని ప్రవేశపెట్టారనే సత్యాన్ని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విస్మరించడంపట్ల విచారం ప్రకటించారు.

"కొంతమంది వ్యక్తులు ద్వేషంతో, వాస్తవ పరిస్థితిని చూడకుండా కళ్ళు మూసుకొనడంవల్ల దుర్దృష్టకరం, విశ్వాన్ని విస్మరించి పాకిస్తాన్‌ను సమర్థించడమే భారీ ధ్యేయం."

"శ్రీ నారాయణ్ ప్రకటనలో మతతత్వాన్ని గూర్చి ప్రస్తావించడం అసందర్భం అర్థంహీనం కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమనే విషయాన్ని రాజ్యాంగం, కాశ్మీర్ రాజ్యాంగం కూడా గుర్తించాయి." అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కాశ్మీర్ ప్రధాని శ్రీ జి. ఎం సాదిక్ యీ విషయంలో అవలంబించిన వైఖరిపట్ల హర్షం ప్రకటించారు కాశ్మీర్ రాజ్యాంగంలోని అన్ని అంశాలను కాశ్మీర్‌కు వర్తింప చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

గుప్తధనం స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వ చర్యలు

లోకసభ వచ్చే సమావేశంలో ఆర్థిక మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 (పి టి.ఐ)

గుప్తధనాన్ని బయటకు తీయడానికి ఎటి చర్యలు గైకొన్నవి, పార్లమెంటు వచ్చేసమావేశంలో వివరించగలనని ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోక్‌సభలో హామీ యిచ్చారు

గుప్తధనాన్ని వెలికి తీయడానికి ఇంతవరకు గైకొన్న చర్యలను తెలియచేస్తూ ఒక ప్రకటన చేయవలసిందిగా సభ్యులు కోరగా శ్రీ కృష్ణమాచారి పై విధంగా హామీ యిచ్చారు.

ఆదాయం పన్ను విధించబడిన భారీ సంఖ్య యీ సంవత్సరం 20లక్షలవరకు పెరగవచ్చునని ఆర్థిక మంత్రి చెప్పారు.

పన్ను ఎగవేతను అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు గైకొంటూనే ఉన్నదని. పన్నుల ఎగవేసేవారిని గూర్చి వివిధ వ్యక్తులనుండి సమాచారం సేకరించడానికి, రికార్డులను స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉన్నదని శ్రీ కృష్ణమాచారి చెప్పారు

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ మొత్తం అస్తి 10 కోట్ల రూపాయలని తెలియచేశారు. ఆయన ఆదాయం పన్ను రూపంలో ఆయననుండి ఎంత వసూలు చేశారో తెలియచేయాలని శ్రీ యు ఎం. త్రివేదీ అడిగారు.

దీనిపై ప్రధాని శ్రీ జి. ఎ సాదిక్ యీ విషయంలో అవలంబించిన వైఖరిపట్ల హర్షం ప్రకటించారు కాశ్మీర్ రాజ్యాంగంలోని అన్ని అంశాలను కాశ్మీర్‌కు వర్తింప చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

మొగిలిపాలెంలో కంబళ్ల విక్రయం

మొగిలిపాలెం, డిసెంబరు 24

ఉస్మానియా పారిశ్రామిక సహకార సంఘం యాజమాన్యం (మొగిలిపాలెం) గ్రామంలో ఈ నెల 14వ తారీఖున విక్రయానికి పర్వరచిన సంతకు శ్రీ సి. కృష్ణారెడ్డి ప్రారంభోత్సవంజరిపారు కంబళ్ళ విక్రయంపైన రూపాయి మొత్తం 20 పైసలు 0పైసలును ఇవ్వనున్నారు. ప్రతిసోమవారం జరిగే సంతకు చుట్టుపట్టల 10 గ్రామాలనుండి ప్రజలువస్తారు.

మాజీ సైనికులకు ఉపాధికల్పన

యజమానుల సంస్థలను సంప్రదించాలని సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 24

మాజీసైనికులకు ఉపాధి, పునరావాసాల కల్పనగురించి విజ్ఞానభవనంలో నిన్న జరిగిన భారత సైనికులు, భారీకులు, వైమానికుల సంక్షేమ సంఘ సమావేశంలో పరిశీలించారు. కేంద్ర రక్షణమంత్రి శ్రీ వై. బి చవాన్ ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆసంస్థ రాష్ట్రాలయాలలోని సిబ్బందిగా మాజీ సైనికులను, వివిధతలో పరిశ్రమలలోని యజమానులను ఈ సమావేశం సిఫార్సు చేసింది భద్రతా దళాలు, పోలీసు దళాలు, ఎక్సైజ్ శాఖలలోని ఉద్యోగులకు మాజీ సైనికులకు ముందు ప్రాధాన్యం ఇవ్వాలని. అందుకు తగినట్లుగా నియామకపు నిబంధనలను సవరించాలని కూడ సిఫార్సు చేశారు. భద్రతా విధులకు సంబంధించిన ఉద్యోగులకు మాజీసైనికులకు ప్రాధాన్యం ఇచ్చేందుకుగాను అభ్యర్థనల కోసం రాష్ట్ర ప్రభుత్వాలు యజమానుల సంస్థలను అడగాలని మరొకసిఫార్సుచేశారు.

జమ్మూ-కాశ్మీరు ప్రధాని శ్రీ జి. ఎం సాదిక్, సంబంధిత ముఖ్యమంత్రులు శ్రీ రామ కిషన్, కేంద్ర రక్షణ ఉత్పత్తుల మంత్రి శ్రీ ఎ యం. భూమన్, కేంద్ర రక్షణ మంత్రి డాక్టర్ డి యస్. కోఠారి యీ సమావేశానికి హాజరైనవారిలో కలరు. సైనికుల యొక్క దరఖాస్తులకు ప్రాధాన్యం యివ్వాలని సంస్థలు ప్రభుత్వం తరఫున చట్టబద్ధంగా 10 గ్రామాలనుండి ప్రజలువస్తారు.

కొత్త మండలంలో గుంటుకల్ డివిజన్ చేర్చాలని అభ్యర్థన

హైదరాబాద్, డిసెంబర్ 24

నిజాంరాష్ట్రంలో నూతనంగా నిర్మించే రైల్వే మండలంలో గుంటుకల్ డివిజన్ చేర్చవలసిందిగా అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ సంయుక్త సోషలిస్టుపార్టీ జనరల్ కార్యదర్శి శ్రీ ఎం. రామచంద్రరావు ఒక ప్రకటన చేశారు.

గుంటుకల్ ను కొత్త మండలంలో చేర్చటం సహేతుకం, న్యాయసమ్మతం అని ఆయన ఈ ప్రకటనలో వివరించారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి గుంటుకల్ ను నూతన రైల్వే మండలంలో చేర్చే విషయంలో సత్వర చర్యలు తీసుకోవాలని, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులు సమన్వయంతో ఈ విషయంలో కృషి చేయాలని ఆయన అభ్యర్థించారు.

షోలాపూర్ చేర్పుటంపట్ల అసమ్మతి

షోలాపూర్, డిసెంబరు 24 (పిటిఐ)

షోలాపూర్ డివిజను నూతనంగా నిర్మించే నిజాంరాష్ట్ర రైల్వే మండలంలో చేర్పుటవల్ల ఈ డివిజన్‌లోని వాణిజ్య విభాగాలకు యెక్కువ ఇబ్బందులు ఉత్పన్నమౌతాయని నిన్నరాత్రి షోలాపూర్ వాణిజ్యమండలి అధ్యక్షుడు పారిమెంటు సభ్యుడు శ్రీ యం. నిజాదడి ఇక్కడ చెప్పారు.

షోలాపూర్ వాణిజ్యవర్గ ప్రతినిధులలో సంప్రదించకుండా ప్రభుత్వం నిర్ణయం గైకొనినందుకు విచారం వెలిబుచ్చారు

నూతన రైల్వేమండలం భాలాచిన్నదిగా నున్నందువల్ల ఇక్కడ పని చేసే సిబ్బందికి ప్రమోషన్లు పొందే అవకాశాలు చాలాతక్కువగా వుంటాయని, షోలాపూర్ డివిజన్ జాతీయ రైల్వే మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు కార్యదర్శి శ్రీ టి. కె అనంతరామన్ ప్రకటించారు.

షోలాపూర్ డివిజన్‌ను నూతన రైల్వేమండలంలో చేర్చవందుకు నిరసనను తెలుపుతూ, కాప్రియ గిర్ని కాంగార్ సంఘ కార్యదర్శి శ్రీ ఎం. డి. విభూతి రైల్వేశాఖ మంత్రికి తంతి వార్తను పంపారు.

ఆహార సమస్యా పరిష్కారానికి మహిళల తోడ్పాటు

ఢిల్లీసభలో శ్రీమతిఇందిరాగాంధీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 (పిటిఐ)

దేశ సమస్యలను అవగాహన చేసుకుని, వాటి పరిష్కారానికి శ్రద్ధతో కృషి చేయవలసిందిగా, సమాచార ప్రసార శాఖల మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ మహిళలకు విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మహిళా విభాగం ఏర్పాటు చేసిన మహిళా సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీమతి ఇందిరాగాంధీ పైవిధంగా విజ్ఞప్తి చేశారు. సుమారు వెయ్యిమంది మహిళలు యీ సదస్సులో పాల్గొంటున్నారు.

ఆహార ధాన్యాల కొరతవల్ల మహిళలు ఎక్కువగా ఇబ్బందులకుగురైనారని అవసరమైన చానిన్ని నిత్యావసర వస్తువులను ఎవరూ దాచిపెట్టకుండాను, వ్యాపారస్థులు అధిక ధరలు వసూలు చేయకుండాను మహిళలు జాగ్రత్త వహించిన పక్షంలో ఆహార సమస్యా పరిష్కారానికి అది దోహదం చేయగలదని ఆమె అన్నారు.

తమ గృహాలలో ఆహార అలవాట్లను మార్చుకోవడానికి మహిళలు కృషి చెయ్యాలని ఆమె ఉద్బోధించారు.

వాడరేవు అభివృద్ధి పథకం

గుంటూరు, డిసెంబర్ 24 (పిటిఐ)

గుంటూరు జిల్లాలోని చీరాల సమీపంలో వాడరేవు వద్ద సముద్రతీరం నుండి 1000 అడుగులు పొడవుకట్టను నీటిలోకి నిర్మించటానికి 60 లక్షల రూపాయలు వ్యయమౌతుంది.

ఇటీవల కేంద్ర రవాణా మంత్రిత్వ అభివృద్ధి శాఖ డైరెక్టరు వాడరేవు వచ్చి స్థానిక అధికార అధికార ప్రముఖులతో రేవు అభివృద్ధిని గురించి చర్చలు జరిపారు.

సముద్రపు నీటిలోకి కట్టను నిర్మించటం వల్ల గుంటూరు జిల్లా మండి పొగాకు, మిర్చి, జీడిపప్పు ఎగుమతి చేయటానికి సౌకర్యం ఏర్పడుతుందని శ్రీ దేశముఖ్ చెప్పారు.

సముద్రపు వొడుకు శాకివాడలో 7 మైళ్లు దూరంలోను మచిలీపట్నంలో 6 మైళ్ల దూరంలోను ప్రస్తుతం ఓడలకు లంగరువేస్తున్నారు. కాని వాడరేవులో 1.6 మైళ్ల దూరంలో మాత్రమే ఓడలకు లంగరు వేయవలసి వస్తుంది. వాడరేవును అభివృద్ధిచేయటం వల్ల ఇంధన రేవులకు గల ఖర్చు తగ్గుతుంది.

వాడరేవు పరిశ్రమ నిమిత్తం రు. 36 లక్షలు వెచ్చించినట్లు అయన తెలిపారు.

కొత్త జోన్ ఏర్పాటుకు రైల్వే సిబ్బంది హర్షం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్ డిసెంబర్ 24

"సౌత్ సెంట్రల్ రైల్వేజోన్" ఏర్పాటుకు సంబంధించిన ప్రకటనను సికిందరాబాదు డివిజన్‌లోని సెంట్రల్ రైల్వే ఉద్యోగులు అత్యంత ఆనందోత్సాహాలతో స్వీకరించారు. కొత్త రైల్వే మండలం ఏర్పాటు చేయడంవల్ల రైల్వే నిర్వహణ వ్యవహారాలు సమర్థవంతంగా కొనసాగగలిగి సికిందరాబాదు డివిజన్‌లోని రైల్వే అధికారులు ఆయా అంశాలపై నిర్ణయం తీసుకోవే విషయంలో జోనాయిలోని విజ్ఞాపియా చెర్మిన్‌పర్సన్ అధికారులపై ఆధారపడే పరిస్థితి తొలగిపోగలదు. విభాగానికి సంబంధించిన అన్ని విషయాలపై సికిందరాబాదులోనే నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

తెలంగాణాలోని రైల్వే సిబ్బందిని ఇతర ప్రాంతాలకు బదిలీచేసే సమస్య ఇకముందు తలెత్తదు.

అపరిష్కృతంగా నిలిచివున్న రైల్వే ఉద్యోగుల కోర్కెలు సమస్యలు సికిందరాబాదులో పరిష్కారం కాగలవన్న అభిప్రాయాన్ని రైల్వే కార్మిక సంఘాలలో ఒకరు వ్యక్తంచేశారు.

గర్భాశయంలో అమర్చే సంతాన నిరోధసాధనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24

అఖిల భారత విద్యాసంస్థ శాస్త్రజ్ఞులు నిరోధకాలు కేంద్రంలో గర్భాశయంలోపల అమర్చే గర్భనిరోధక సాధనాల తయారీని గురించి 1962 ఆగస్టు నుండి ప్రయోగాలు జరుపుతున్నారు. ఆ సాధనాల ఉపయోగం వాటి ప్రయోజనం, వాటికి అందరి ఆమోదం, అన్న విషయం పరిశీలిస్తున్నారు. సుమారు 486 మంది స్త్రీలు ఈ సాధనాన్ని వాడుకోవడం ఫలితంగా గర్భం రాకుండా అది పూర్తిగా రక్షణ యిస్తుందనీ అందరికీ ఆమోదకరమైనదనీ తేలింది.

కైరా జిల్లాలోని నడియాద్‌లోగల మహా గుజరాత్ ఆస్పత్రిలో ఏడాది నుండి ఈ సాధనాలను వాడుకచేస్తున్నారు ఫలితాలు ప్రోత్సాహకంగా వున్నందున గుజరాత్‌లోని మూడు ప్రాంతీయ కుటుంబ నియంత్రణ కేంద్రాలలోనూ, 8 గ్రామ కుటుంబ నియంత్రణ కేంద్రాలలోను వాడుకచేయడానికి నిర్ణయించారు. 1965 జనవరి నుండి ఒక సంవత్సరంపాటు 1 లక్ష మంది స్త్రీలకు దీని ప్రయోజనాలు లభించేట్లు చేయడానికి కృషి జరుగుతుంది.

హాకీ ఆటపై డాక్యుమెంటరీ

బొంబాయి, డిసెంబర్ 24

"మన జాతీయ క్రీడ-హాకీ" అనే పేరిట ఫిల్మ్స్ డివిజన్ నిర్మించిన డాక్యుమెంటరీ చిత్రం యీ నెల 25 వ తేదీన దేశవ్యాప్తంగా విడుదలవుతోంది.

మన దేశంలో హాకీ ఆట వివిధంగా జనాదరణ పొందుతూ, ప్రముఖ స్థానాన్ని అందుకుందో యీ చిత్రంలో వివరించబడింది.

టోకియోలో జరిగిన ప్రపంచ ఒలింపిక్ పోటీలలో హాకీ ఆటలో భారత జట్టు విజయం సాధించిన దృశ్యాలను కూడా యిందులో చేర్చారు

హిందుస్తాన్ వికోటాకోస్ సంస్థ రూపొందించి. నిర్మించిన జెట్ శకటం విమానం తొలియాన దృశ్యాలు ఈ వారాంతంలో విడుదలయ్యే భారత వార్తాచిత్రంలో వున్నాయి. ఈ జెట్ విమానంలో ప్రవేశభాగం భారతదేశంలోనే ఉత్పత్తియింది. ఈ జెట్ విమానంపేరు "కిరణ్" శబ్ద వేగాన్ని మించిన వేగంతో వయసించే విమానాలను నడిపే విమాన చోదకులకు శిక్షణ యిచ్చేందుకు యీ జెట్ విమానాన్ని వాడుతున్నారు.

ఢిల్లీలో జరిగిన 22వ అంతర్జాతీయ భూగర్భశాస్త్రం మహాసభ ప్రపంచ వైజ్ఞానిక సంస్థ బొంబాయిలో ఏర్పాటు చేసిన వర్ణ చిత్ర ప్రదర్శనం పెంగుయిన్‌లో జరిగిన కామన్ వెల్త్ విద్యా యాత్ర పరిశోధన సంస్థ సమితి సమావేశం--వీటి కాలాకు దృశ్యాలు కూడా యిందులో వున్నాయి.

పూనాలో జరిగిన సాయుధ దళాల వ్యాయామ క్రీడాపోటీల దృశ్యాలను, బెంగుళూరులో భారత సంవాహక జట్టులమధ్య జరిగిన క్రికెట్ టెస్టుపోటీ దృశ్యాలను కూడా యిందులో చేర్చారు.

నెహ్రూ స్మారక చిహ్నాలుగా బాల భవనాలు

న్యూఢిల్లీ డిసెంబర్ 24 పిటిఐ

దేశంలో అనేకచోట్ల "నెహ్రూ భవనాలు" పేరుతో బాలికలకు వేరుగా మందిరాలు ఉన్నత విద్యా బోధనకు "నెహ్రూ అకాడమి" పేర ఒక స్థాయి సంస్థను ఏర్పాటు చేయాలని నెహ్రూ స్మారక నిధి నిర్ణయించింది.

నెహ్రూ మ్యూజియంకు అనుబంధంగా ఆధునిక గ్రంథాలయాన్ని నెలకొల్పాలని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సంకల్పించింది.

శాంతి, అంతర్జాతీయ అవగాహనపై నెహ్రూ స్మారక ప్రసంగాల నేర్పాటు చేసి ఉత్తమ ప్రసంగానికి లక్ష రూపాయల అవార్డును ప్రకటించాలనికూడా నిశ్చయించారు.

సదస్సాధ్యక్షులు డాక్టర్ జాకీర్ హుసేన్, ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, విద్యామంత్రి శ్రీ ఎం సి. చాగ్లా, సమాచారశాఖ మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నెహ్రూ స్మారక పథకాన్ని గురించి చేపట్టిన చర్యలపై గోష్ఠిలో ప్రకటించారు.

నెహ్రూ అకాడమి కళా విజ్ఞాన శాస్త్రాల పరిశోధన కేంద్రంగా ఉండగలదని, అందరి గ్రాడ్యుయేట్ గ్రాడ్యుయేట్ పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో కొద్ది మంది ఎన్నికచేసిన విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇస్తాయని కూడ ప్రకటించారు. స్వర్గీయ నెహ్రూకు అభిమాన విషయాలైన ఫ్లాసింగ్. జాతీయ సమైక్యత, విజ్ఞానశాస్త్ర అభివృద్ధిలో ప్రత్యేకశ్రద్ధ వహించి విద్యార్థులకు ఈ స్కాలర్ షిప్పులు ఇస్తారు

ఢిల్లీ-విశాఖపట్నం విమాన సర్వీసుకు అభ్యర్థన

న్యూఢిల్లీ, డిసెంబర్ 24

భోపాల్, శిలాయిచ్చారామ్యూఢిల్లి నుండి విశాఖపట్నంవరకు నేరుగా విమాన సర్వీసును ప్రవేశపెట్టాలనిమధ్య ప్రదేశ్ కు చెందిన, కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యులు ఒకరు సూచించారు.

శాంతి, అంతర్జాతీయ అవగాహనపై నెహ్రూ స్మారక ప్రసంగాల నేర్పాటు చేసి ఉత్తమ ప్రసంగానికి లక్ష రూపాయల అవార్డును ప్రకటించాలనికూడా నిశ్చయించారు.

సదస్సాధ్యక్షులు డాక్టర్ జాకీర్ హుసేన్, ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, విద్యామంత్రి శ్రీ ఎం సి. చాగ్లా, సమాచారశాఖ మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నెహ్రూ స్మారక పథకాన్ని గురించి చేపట్టిన చర్యలపై గోష్ఠిలో ప్రకటించారు.

నెహ్రూ అకాడమి కళా విజ్ఞాన శాస్త్రాల పరిశోధన కేంద్రంగా ఉండగలదని, అందరి గ్రాడ్యుయేట్ గ్రాడ్యుయేట్ పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో కొద్ది మంది ఎన్నికచేసిన విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇస్తాయని కూడ ప్రకటించారు. స్వర్గీయ నెహ్రూకు అభిమాన విషయాలైన ఫ్లాసింగ్. జాతీయ సమైక్యత, విజ్ఞానశాస్త్ర అభివృద్ధిలో ప్రత్యేకశ్రద్ధ వహించి విద్యార్థులకు ఈ స్కాలర్ షిప్పులు ఇస్తారు

సైనిక సిబ్బందికి జనరల్ చౌధురి బహుమతి ప్రదానం

కలకత్తా, డిసెంబర్ 24 పి. టి. ఐ

పశ్చిమ బెంగాల్ గవర్నర్ జె. ఎన్ చౌధురి, నేటి ఉదయం ఇక్కడ జరిగిన దర్శనీయమైన పెరేడ్‌లో పేరా పతకాలు, విశిష్టసేవా పతకాలు తరగతి 888 మంది సిబ్బందికి బహూకరించారు.

పైనిక సిబ్బందిలో ఒకరికి, భారి మరణానంతరం, ఉత్తర సరిహద్దులోని మాగాలాండ్, నాంగోబాలాంగ్, కార్గిల్ రంగాలలో ప్రదర్శించిన వీరోచిత సాహసం, శౌర్యదీక్ష, కార్యదక్షత, యుద్ధనైపుణికి పేరా పతకం బహూకరించబడింది.

ఒక మహిళతోకూడా కలిపి ముగ్గురికి విశిష్ట సేవాపతకాలు లభించాయి బ్రిగేడ్ పెరేడ్ గ్రౌండ్ వద్దకు జనరల్ చౌధురి కారులో మేజర్ జనరల్ ఎం. జి. దివాన్ జి. ఓ. సి. బెంగాల్ ప్రాంతం స్వాగతం చెప్పారు. పశ్చిమ సైనికాధికారి గౌరవ వందనం స్వీకరించారు.

జనరల్ చౌధురి, బహుమాన గ్రహీతలకు ఉత్తమ సేవాపతకాన్ని ప్రదానం చేశారు.

ఉరవకొండలో పొట్టిశ్రీరాములు వర్ధంతి

ఉరవకొండ, డిసెంబర్ 24

స్థానిక పౌర గ్రంథాలయంలో ఈ నెల 15వ అమరజీవి పొట్టి శ్రీరాములు 12వ వర్ధంతి సభా నిర్వాదంగంగా జరిగింది. ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన సభకు శ్రీ వి. పాండురంగారావు అధ్యక్షత వహించారు. పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రను. గుణగణాలను వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్ అధికారి శ్రీ నంబూరి వారాయణప్ప ప్రసంగించారు. గ్రంథాలయాధికారి శ్రీ రంగయ్య సభను సమర్పణ చేశారు.

ఖమ్మం జిల్లాలో భారీ యెత్తున దేవాదాయాల దుర్వినియోగం

మంత్రి ఆలపాటి దర్యాప్తులో వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ డిసెంబర్ 24

ఖమ్మం జిల్లాలోని అనేక దేవాలయాలలో భారీయెత్తున ధన దుర్వినియోగం జరుగుతున్నట్టు దేవాదాయశాఖ, మునిసిపల్ పరిపాలనశాఖమంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య ఇటీవల జరిపిన పర్యటనలో వెల్లడైనది

సుమారు రూ 9 దేవాలయాల నిధులకు తహసీల్ దార్లు జవాబ్దారి వహించవలసి ఉందని, వీరిలో కొన్ని దేవాలయాల సందర్శనంలో తన్ను అనేక దేవాలయాల ఆదాయాలకు తహసీల్దార్లు కాని, మేనేజిమెంట్లుకాని లెక్కలు చూపలేకుండా ఉన్నారని మంత్రి శ్రీ వెంకటరామయ్య పేర్కొన్నట్టు పత్రికా విలేకరులతో సూచ్యాడుతూ అన్నారు.

దేవాలయాలపై అజమాయిషీ అధికారాలు గల కలెక్టరు, డివ్యూటీ కలెక్టర్లు సైతం తమ ప్రత్యేక పత్రికా ప్రకటనలో తమ సమాధానాలు చెప్పలేకుండా ఉ

వాణిజ్యభూమి

నగరస్టాక్ మార్కెట్‌లో తుంగభద్రా ఇండస్ట్రీస్ సిర్పూర్ పేపర్ షేర్లలో స్వల్పవ్యాపారం

హైదరాబాద్, డిసెంబర్ 24

నేడు హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారంలో కొన్ని కంపెనీల షేర్లలో మాత్రమే లావాదేవీలు జరిగాయి. పరిమితంగా జరిగిన వ్యాపారంలో తుంగభద్రా ఇండస్ట్రీస్ షేర్లలో మాత్రం సిర్పూర్ పేపర్ షేర్లలో మాత్రమే స్వల్పంగా లావాదేవీలు జరిగాయి.

తుంగభద్రా ఇండస్ట్రీస్ షేర్ల ధరలు స్వల్పంగా పెరిగి 10-25 వద్ద సిర్పూర్ పేపర్ షేర్ల ధర 25 పైసలు తగ్గి 12-25 వద్ద ముగిసాయి

ముగింపు ధరలు: (డిసెంబర్ 24)

అర్థివరి షేర్ల వివరాలు:-

బోనస్ షేర్లు: ఆటమ్ బాహా 72-00 డి.టి.ఎస్. 74-00, ఎమ్.ఎస్.కె 1-50 కెకె పిక్ 7-12, ఉష్మాన్ పాహి 55-00, సూర్యలక్ష్మి 10-00, ఎమ్మెగ మార్ స్పిన్నింగ్ 100-00, పెన్ గన్ కెమికల్స్ 75-00, తెలంగాణా స్పిన్నింగ్ 5-00.

ఇంటరిమ్: అమ్రిక్ మెటల్స్ 11-35, హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్ 24-00, మోడర్న్ ఇండియా 10-00 అల్లాబాంధ్ర 5-00.

కెమికల్స్: కెమికల్ ఫార్మ్యూలేషన్స్ 19-00, కెమికల్ పెర్టిలైజర్స్ 4-75, ఎమ్రో కెమికల్ 4-00, కోరమాండల్ పెర్టిలైజర్స్ 7-50.

మిశ్రమజాబితా: బింగ్ రేడ్ 9-75, భారత్ మల్టాన్ 22-00, తుంగభద్రా ఇండస్ట్రీస్ 10-25, టాంక్ ఫ్లాస్ 7-75, అప్పెస్టాన్ కమెంట్ 40-50, రోటరీ 12-00, వజ్రమ్ కెమికల్స్ 100-00, ఇండియన్ టెలా పేపర్స్ 109-50, ఆటోఫిన్ లిమిటెడ్ 46-50.

సుగర్స్: నిజామ్ సుగర్ 60-50.

పేపర్స్: సిర్పూర్ పేపర్ 12-25, గవర్నమెంట్ సెక్యూరిటీలు:- ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 97-25, 4 1/2 శాతం (1974) 97-75, 4 1/4 శాతం (1970) 97-00 (1972) 97-00, 4 శాతం (1967) 97-00, (1968) 97-00 (1969) 96-00, (1971) 96-50, మైసూర్ రుణ బాండ్లు:- కాష్ట్ర విద్యుత్ బాండ్లు 4,1/4 శాతం (1970) 4 3/4 శాతం (1975) 96-00.

డిసెంబర్లు:- తుంగభద్రా ఇండస్ట్రీస్ 5 1/2 శాతం 900-00.

ప్రిఫరెన్స్ షేర్లు జారీలు:- నిజామ్ సుగర్ 5 శాతం 19-75, నిజామ్ సుగర్ 4 శాతం 16-00, సిర్పూర్ పేపర్ 6 శాతం 62-76, వజీర్ మల్టాన్ 4 శాతం 92-00, సిర్పిల్క్ 6 శాతం 126-00, వజ్రమ్ కెమికల్స్ 9.8 శాతం 100-00, సూర్యలక్ష్మి స్పిన్నింగ్ 5 శాతం 100-00, సూర్యలక్ష్మి 7 శాతం 10-00, పెన్ గన్ ఫ్లాట్ ఫిల్స్ 5 శాతం 100-00, అల్లాబాంధ్ర 8 శాతం 50-00, తెలంగాణా స్పిన్నింగ్ 9.8 శాతం 5-00.

రైల్వేలు:- ఎన్. ఎన్. రైల్వే 5 శాతం 210 00; 6 శాతం 220-00.

యూనిట్ రేటు

బొంబాయి, డిసెంబర్ 24

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు ఎల్లుండి (26 వ తేదీ) అమ్మకపుధర 10-50 వద్ద కొనుగోలు ధర 10-00 వద్ద ఉంటాయి.

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాస్, డిసెంబర్ 24

నేడు మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం కొన్ని ప్రముఖ కంపెనీల షేర్లలోనే జరిగింది. రేపటి రోజున కిస్ మిస్ పండుగ పురస్కరించి ఆ రోజున స్టాక్ మార్కెట్లు కొత్త లావాదేవీలు చేయడానికి అవకాశమివ్వలేదు.

మిశ్రమజాబితాలో ఆలోక్ టెక్స్టైల్స్ షేర్ల ధర 15 పైసలు, ఇండియా సిమెంట్స్ షేర్ల ధర 5 పైసలు పెరిగాయి. అయితే మెట్టూరు కెమికల్స్ షేర్ల ధర మాత్రం 8 పైసలు తగ్గింది.

ప్లాంటేషన్స్‌లో పెరియకరమలై షేర్ల ధర స్వల్పంగా పెరిగింది.

సూచన:- రేపటి నుండి జనవరి 3 వ తేదీ వరకు మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి మూసి ఉంటుంది.

ముగింపుధరలు (డిసెంబర్ 24)

బాయిదా జాబితా:- దక్కన్ సుగర్స్ 10-25, బ్లూ మౌంటెన్స్ 2-25 లోచిన్ మిల్స్ 6-07, వ్యాలిజేడ్ కాఫీ 25-65, పెరియకరమలై లాసెన్సాలి 3-37, పెరియకరమలై 3-72, అడ్వాన్స్ 132-00, మదురా 36-25, బిర్లా ఇండియా విస్కోస్ 108-50, తిరువాన్కూరు రేయాన్స్ 17-75, అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 24-12, ఆలోక్ టెక్స్టైల్స్ 7-40, బాల్మర్ లారీ కమెంట్ 12-75, ఇండియా సిమెంట్ 5-15, మెట్టూరు కెమికల్స్ 14-25.

మిశ్రమజాబితాలు:-

భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం హామీ నవంబర్ 87, ఇండియన్ ఫ్లాగ్ ఎల్క్ట్రిక్ 14-25, గుడ్ ఇయర్ 19-00, హిందూస్థాన్ అల్యూమినియమ్ 12-31, ఇండియన్ కెమికల్స్ 6-69 ఇండియా కార్బన్ 13-00, ఇండియన్ ఆస్బెస్టాస్ 22-50 మార్టిన్ బర్న్ 25-75, వేస్టల్ ఇన్సులేటెడ్ కేబుల్ 24-87, కార్బోలిన్ ఇండియా 121-00 మోహన్ బ్రదర్స్ 18-94 యూనియన్ కార్బైడ్ 28-75, వాల్ ఫార్మ్ 3 19, ఇండియా పేపర్ పల్ప్ 10-69, శేషసాయి 7-10, టిటాఘడ్ పేపర్ 11-31, స్టార్ పోడక్షన్ 8-75, హుగ్లీ గ్యాంగెస్ ఫైనాన్షియల్ 1-44 మిడ్నాపూర్ జూట్ 38-75 ప్రోటీన్ 7-87, ఇండియా స్టీమ్ పిప్ 6-44

టీ:- బెర్వర్ టీ 165-00, బర్న్ టీ 148-00, కోటముల్లై 15-00, పత్రి కోలా 151-00

పోర్టలెన్స్ బాటాలు:- మ్యూనిక్ రియా 2-00, శ్రీ మధుసూదన్ కాటన్ 58-00, అగర్వాల్ 64-00, హిందీగ్స్ 86-00, దీప వలస 89-50, వాకుమ్ చంద్ 96-00, మెటల్ బాక్సెస్ 79-50, ఇండియన్ బర్న్ 82-50, ఆయుర్వేద ఇండస్ట్రీస్ 102-00, లింగి యాటి 52-50, తేజపూర్ టి 6-81

నాటక కళాభివృద్ధికి ప్రముఖ రంగస్థల నటులకు సహాయం

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 24

రాష్ట్రంలో నాటకరంగం పునరుద్ధరించడానికి ప్రముఖ రంగస్థల నటులకందరికి వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం చేయాలని శాసనమండలి సభ్యులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సూచించారు.

నేడు సాయంత్రం రవీంద్రభారతిలో సినీనటుడు నాగభూషణం జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన సంతాప సభలో ప్రసంగిస్తూ శ్రీ బ్రహ్మయ్య పై విధంగా అన్నారు. రాష్ట్రంలో నాటక కళాభివృద్ధికి రంగస్థల ప్రముఖులతో ఒక కమిటీని నియమించాలని కూడా ఆయన సూచించారు. రంగస్థలాభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తున్నందుకు అభినందిస్తూ ఇంకా ఇతోధికంగా సహాయం చేయవలసిందిగా ఆయన అభ్యర్థించారు.

ప్రభాత అభిరామ్ పోలైన ఆంధ్రా యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రారు శ్రీ కె.వి. గోపాలస్వామి మాట్లాడుతూ మన రాష్ట్రంలో నటనవృత్తిగా చేసుకున్నవారు మొత్తం నాటకాన్ని దృష్టిలో పెట్టుకోవడంలేదు తమ వ్యక్తిగత పాత్రలనే ప్రధానంగా భావించడంవల్ల నాటకకళ దెబ్బతిన్నదని అన్నారు. నాటకకళ బాగున్నప్పుడే నటులకు మధ్య సమన్వయం, నిరంతరం నాటక ప్రదర్శనలు ఇస్తూ ఉండటం చాలా అవసరమని ఆయన అన్నారు.

కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ శ్రీ అవదం సభకు అధ్యక్షత వహించారు.

లలిత కళామిత్ర బృందం శ్రీ కె. హనుమంతరావు బ్రావిన "పాలెగాడు" నాటకాన్ని ప్రదర్శించారు.

లావోస్‌కు విదేశీ సైనికుల తరలింపు: పాథెట్ లావో ఆరోపణ

హాంగ్‌కాంగ్, డిసెంబర్ 24 (రాయిటర్)

బామనక పాంతాలపై రెండు తియాలాండ్‌కు లావోస్‌లోకి ఫిలిప్పైన్, కొరియా టాంగ్ చైనీస్, థాయ్ సైనికులను పంపించినట్లు పాథెట్ లావో రేడియో నేడు ఆరోపించింది. అమెరికన్ సామ్రాజ్యవాదులు థాయ్‌లాండ్‌లోని ఉడోరన్ అనే విమానాశ్రయంనుండి పై సైనికులను లావోస్‌లోని మితవాద ప్రాంతాలకు తరలించినట్లు పాథెట్ లావో రేడియో పేర్కొన్నది.

ఫిబ్రవరి 15వ తేదీన కేరళలో ఎన్నికలు

ట్రివేండ్రం, డిసెంబర్ 24 (యు.ఎస్.ఐ)

కేరళలో ఫిబ్రవరి 15వ తేదీన ఎన్నికలు జరుగుతాయని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ శ్రీ కె.వి.కె. సుందరం చెప్పారు.

కాపు మాచించిన ఎన్నికల కార్యక్రమానికి అన్ని రాజకీయపక్షాల వారు సహకరించగలరని, ఈ విషయాలను రాష్ట్ర గవర్నరుకు తెలియజేస్తానని శ్రీ సుందరం ప్రకటించారు. కామిషన్ తన తుది నిర్ణయాన్ని అక్టోబర్ 19 కామిషన్ సమావేశం పరిశీలన జనవరి 21న తదేవ జరుగుతుందని. జనవరి 21 లోగా ఉపసంహరించుకోదలచిన అభ్యర్థులు ఉపసంహరించుకోవచ్చును.

పాకిస్తాన్ ఆక్షేపణను ఖాతరు చేయడంలేదని ప్రధాని శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 24 (యు.ఎస్.ఐ)

రాజ్యాంగంలోని 356వ ఆర్టికల్‌ను 357వ ఆర్టికల్‌ను జమ్మూ కాశ్మీర్ కు వర్తింపచేయడంవల్ల పాకిస్తాన్ తెలిపిన ఆక్షేపణను భారత ప్రభుత్వం ఖాతరు చేయలేదని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు ఇక్కడ తెలిపారు.

ఈ విధంగా ఆర్టికల్స్‌ను వర్తింపచేయటం కేవలం అంతరంగిక విషయమని ఆయన అన్నారు.

ఆ రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థనపై కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం గైకొన్నదని పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ప్రధాని తెలిపారు

ఇటీవల రాంచీలో ప్రజాస్వామిక శాంతిపదమ్ నిర్వహించడాన్ని ఆయన సమర్థించారు.

ప్రముఖ హిందీకవి మైథిలీశరణ్ గుప్తా మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ ఈ సభ సంతాపం తీర్మానించింది.

రాష్ట్ర స్కౌట్లు, గైడ్ల బృందానికి వీడ్కోలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, డిసెంబరు 24

అఖిలభారత స్కౌట్లు గైడ్ల సమ్మేళన శిబిరంలో పాల్గొనటానికి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 600 మంది స్కౌట్లు గైడ్లు, స్కౌట్లు, గైడ్ కమిషనర్లు శ్రీ పి. ఎస్. మాధురి శ్రీమతి బాదల్ ల బాయకత్వాన నేడు ఉదయం ప్రత్యేక రైలులో ఇక్కడి నుండి అలహాబాదుకు వెళ్లారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషను ప్లాట్ ఫారంవద్ద ఈ బృందానికి వీడ్కోలు యివ్వడానికి వచ్చినవారిలో స్కౌట్లు గైడ్ల తలిదండ్రులు బాంధవులు మిత్రులు, శ్రేయోభిలాషులు యం ఆర్. శర్మ, మొహమ్మద్, పేట్ జ్వాలా దాస్ వున్నారు.

నాగార్జునసాగర్ మిగులు నీటి పారుదలకు వేరే డ్రెయిన్ అవసరం

నిపుణుల సంఘానికి గుంటూరుజిల్లా నాయకుల విజ్ఞాపన

(ఆంధ్రభూమి విశేష)

గుంటూరు, డిసెంబర్ 24

వరద నివారణ నిపుణుల సంఘం అధ్యక్షులు శ్రీ వి.వి. మిశ్రా సభ్యులు వి అవందిలావు జాకర్ డి.వి. లోగ్లేకర్ జి.వి.వరప్రసాదరావు వి యస్ కుమార్ తమ గుంటూరు జిల్లా పర్యటన సందర్భంలో జాగర్లమూడి మండలంలో ఉన్న కొమ్మూరు కాలువను సందర్శించారు. శ్రీ శివయ్య నాయకత్వాన గుంటూరు జిల్లా స్వతంత్ర పార్టీ ప్రతినిధిబృంద నిపుణుల సంఘం సభ్యులను కలిసి సంగంజాగర్లమూడి నుండి పంటలో బకింగ్‌హాం కాలువకు "అండర్ టన్నెల్" ను నిర్మించాలని తుంగభద్రా కాలువలోకూడా పైకాలవ్వాన్ని పెంచాలనీ, విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత నిపుణుల బృందం నిజాంపట్నం కాలువవద్దకు వెళ్లారు.

జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు నిపుణుల సంఘానికి సమర్పించిన మెమొరాండంలో తుంగభద్ర, రొంపేరు, కెవల్లి, కొత్తి మర్ల మురికి కాల్వల వల్ల వరదలను నిరోధించే కార్యక్రమాలను అంచెలవారిగా అమలుచేయాలని విజ్ఞప్తి చేశారు. వరహాలపాడు పేట, వినుకొండ గుంటూరు కాలువలలో వల్ల వరద నీరు సముద్రంలోకి ప్రవహించడానికి అవకాశం లేకపోవడంవల్ల ఆ నీరు దెబ్బతాంతమంతా వ్యాపించి చేల ఎకరాల పంటను నాశనం చేస్తున్నాయని ఈ మెమొరాండంలో పేర్కొన్నారు నాగార్జునసాగర్ ప్రాజెక్టు మిగులు నీరు సమర్థవంతంగా వినియోగించడానికి ప్రత్యేకంగా కాలువలను నిర్మించాలని శ్రీ నాగేశ్వరరావు ఈ మెమొరాండంలో విజ్ఞప్తి చేశారు.

నివిధమైన ఆలస్యంలేకుండా పెంటపాడు నిరోధక చర్యలు ప్రారంభించకపోతే చెలా ప్రాంతంలోని అయకట్టుకింద నూగాటి భూములు కూడా వరద ముంపునకు గురికాగలవని వారిలాల గోపాలకృష్ణయ్య అన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు కన్నెగంటి రెడ్డమ్మ, కాలువసభ్యుడు శ్రీ వరంధామయ్య, శ్రీ వెంకటరావు ప్రభృతులు వరద నివారణచర్యలు వెంటనే ప్రారంభించాలని కోరుతూ మెమొరాండం సమర్పించారు. వరద నివారణ సంఘం అధ్యక్షులు శ్రీ మిశ్రా తదితరనిపుణులు విజ్ఞప్తులను శ్రద్ధగా ఆలకించారు వరదనివారణ నిపుణుల సంఘం సభ్యులు నీరాల చేరగానే కాలువ పరిషత్తు సభ్యుడు శ్రీ పరోటయ్య, అడుసుమిల్లి శ్రీనివాసరావు ప్రభృతులు నిపుణులసంఘం సభ్యులను కలిసి రొంపేరు వరదలను నివారించడానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిపుణుల సంఘంవారు రొంపేరుగట్టుపై ఉన్న పెటపాలెం పంటకాలువూరు, కడమదురు గ్రామాలను, చిరగంజాం ప్రాంతాన్ని సందర్శించారు.

వారిలాల గోపాలకృష్ణయ్య, నన్నపనేని వెంకట్రావు, అక్కల కోటయ్య, జె. యల్. యన్. చౌదరి, యన్. సింగయ్య, కె వెంకటేశ్వరరావు, యన్. వెంకటస్వామి ప్రభృతులు సమక్షంలో సమర్పించిన మెమొరాండంలో గుంటూరు జిల్లాలోని ముదుగుకాల్వలు ఈ కాల్వలలో వరదవచ్చినప్పుడు అరుగుతున్న వస్తాన్ని వివరంగా పేర్కొన్నారు.

ప్రతిసంవత్సరం వరదవల్ల దాదాపు లక్షాయాభై వేల ఎకరాల పరిపంటకు నష్టం వాటిల్లుతున్నదని మెమొరాండంలో తెలియజేశారు. కృష్ణా గోదావరి జిల్లా ప్రాంతాలలో వచ్చే వరదలను నివారించగలిగితే ఇటు సీ మంచి రైతులు ఉభయ తమ్మలవరకు భారీగా అదనంగా సంపదించవచ్చునని. ఈ విధంగా 15 కోట్ల రూపాయల విలువగల విదేశీ నగదు పొదుపు చేసినట్లవుతుందని సూచించారు. బాగార్జునసాగర్ ప్రాజెక్టు అయకట్టుక్రింద ప్రవహించే మిగులు నీరు పొదుపుకొరకు ప్రత్యేకంగా కాలువలను నిర్మించాలని ఈ మెమొరాండంలో అభ్యర్థించారు.

ఈ పర్యటనలో నిపుణుల బృందం వెంట చీఫ్ ఇంజనీర్ శ్రీ టి. మల్లారెడ్డి, కాలువ సభ్యులు కాలిలాలగోపాలకృష్ణయ్య, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ పి. వెంకటసుబ్బారావు, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు జిల్లా సమాచారపౌరసంబంధాల అధికారి శ్రీ యం ఆర్ గోపాలకృష్ణమూర్తి కూడా పాల్గొన్నారు.

ఇండియా, కువైట్ మధ్య ఒప్పందం: హాంగ్‌కాంగ్ పత్రిక ప్రశంస

న్యూఢిల్లీ, డిసెంబర్ 24

ఇండియా, కువైట్ దేశాలు కుదుర్చుకున్న ఆర్థిక సహకారఒప్పందం ఆసియా, ఆఫ్రికా ఖండాలలో ప్రాంతీయార్థిక సహకారాభివృద్ధికి దోహదం చేయగలదని, ప్రపంచంలో యితర అభివృద్ధి దశలో వున్న దేశాలకు యీ ఒప్పందం మార్గదర్శకం కాగలదనీ హాంగ్‌కాంగ్ నుంచి వెలువడే సౌత్ చైనా మార్నింగ్ పోస్టు అనే పత్రిక వ్యాఖ్యానించింది.

1962 సంవత్సరం చివరలో భారత దేశంపై చైనా దాడి జరిపినప్పుడు భారతదేశానికి మానుషూతి నందజేసి, భారత కాదానికి మద్దతునిచ్చిన తొలి దేశాలలో కువైట్ ఒకటి అని పేర్కొంటూ, ఉభయదేశాలు భారీ యెత్తున అభివృద్ధిపథమిని సాగిస్తున్నాయనీ, యీ కృషిలో పరస్పరం సహకరించుకునేందుకు ఎంతో అవకాశం వుందనీ ఆపత్రిక వ్రాసింది.

"భారత దేశంలో ఎరువుల ఫ్యాక్టరీల స్థాపనకూ, హోటళ్ళ అభివృద్ధికి, సిమెంటు, చక్కెర పరిశ్రమల అభివృద్ధికి కువైట్ సహాయాన్నందజేస్తోంది. కువైట్‌లో వివిధ పరిశ్రమల స్థాపనకుగానూ భారత దేశం ముడి పదార్థాలనూ పాదన సామగ్రులనూ సరఫరా చేస్తోందనీ, సాంకేతిక విజ్ఞానమనూ, వైద్యులనూ, అధ్యాపకులనూ పంపుతోంది. అని ఆ పత్రిక పేర్కొన్నది.

పర్యావరణంలో ఎంతో అభివృద్ధి చెందిన ప్రశాంత రాజ్యాలలో కువైట్ ఒకటి అని అభివర్ణిస్తూ కువైట్‌లో పర్ కలిగిన మెర్సిరుమకుని, కువైట్ అభ్యుదయ పాదన కృషిలో తోడ్పడుతున్న దాదాపు 20 వేల మంది భారతీయులు కూడా కువైట్ జాతీయులు వలెనే పూర్తిగా ప్రశాంతతను పొందుతున్నారని పత్రిక వ్రాసింది.

రక్షణ నిధికి బరోడా మహారాజా లక్షరూపాయల విరాళం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 (పి.టి.ఐ)

బరోడా మహారాజా, జాతీయ రక్షణ నిధి నిమిత్తం ఒక లక్ష రూపాయల చెక్కును ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రికి నేడు అందజేశారు.

సేవింగ్సు బ్యాంకు కాతాదార్లకు వడ్డీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 24

తంతి, తపాలాశాఖ దేశంలోని పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు కాతాదార్లకు విడుదల 16 60,00,000 రూపాయలకు పైబడిన మొత్తాన్ని వడ్డీగా చెల్లించింది. సేవింగ్సు బ్యాంకులో సొమ్ము దాచుకున్నవారి సంఖ్య ఒక కోటికి మించింది. భారత స్వాతంత్ర్య వ్యవకరణ సమయంలో సేవింగ్సు బ్యాంకు డిపాజిట్ దార్లు సుమారు 81 లక్షల మంది మాత్రమే వుండేవారు 1962-63లో డిపాజిట్ దారులు తంతి, తపాలాశాఖ సుమారు 9,42,00,000 రూపాయలు వడ్డీయిచ్చింది 1961-62 లో అయితే సుమారు 8,54,00,00 రూపాయలు.

ప్రస్తుతం దేశంలో 42 00 పోస్టాఫీసులలో సేవింగ్సు బ్యాంకు పొదుపు బ్యాంకులున్నాయి, వీటిలో సుమారు 34 వేల పోస్టాఫీసులు గ్రామీణ ప్రాంతాలలో ఉన్నాయి. డిపాజిట్ల మొత్తం కూడా పెరిగింది పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకులో 1949-50 లో 88,96 కోట్ల డిపాజిట్ చేయబడగా నేడు ఆ మొత్తం 264 96 కోట్లకు పెరిగింది.

సిరిసిల్ల భూమి తనఖా సహకార సంఘం ఎన్నికలు

సిరిసిల్ల, డిసెంబర్ 24

సిరిసిల్ల కాలూకా ప్రాథమిక భూమి తనఖా సహకార సంఘం ఎన్నికలు ఇటీవల జరిగాయి. దీనికు పోటీకి నలుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు:

అధ్యక్షుడు: శ్రీ టి. గోపాలరావు

ఉపాధ్యక్షులు: శ్రీ టి. జగన్నాథ్

సభ్యులు: శ్రీ ఎం. కాశిరెడ్డి

మరి ఐదుగురు సభ్యులుగా ఎన్నికైనారు.

బంగారం కంట్రోలు బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 (పి.టి.ఐ)

లోక్‌సభ నేడు బంగారం కంట్రోలు బిల్లును అత్యధిక మెజారిటీతో ఆమోదించింది.

బిల్లుకు అనుకూలంగా 209 వోట్లు రాగా ప్రతికూలంగా 62 మాత్రమే వచ్చాయి.

నేడు వోటింగ్ జరిగేముందు శ్రీ హెచ్.వి. కామత్ ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీసారు. నిన్న సభాధ్యక్షస్థానంలోవున్న శ్రీ పోతాబాబేవోటింగ్ ఫలితాన్ని ప్రకటించేటప్పుడు చెప్పవలసినమాటలను సరిగా చెప్పలేదని ఆయన అభ్యంతరం చెప్పారు. భవిష్యత్తులో జరగకుండా జరగకుండా చూడాలని ఆయన స్పీకర్‌ను కోరారు.

నిన్న కలటిబ్బంది కారణంగా తాను సభకు రాలేకపోయానని, ఇకముందు నిన్న జరిగిన పొరపాట్లు తిరిగి సంభవించకుండా జాగ్రత్త వహించగలమని హామీనిస్తున్నారు. భవిష్యత్తులో ఎలా జాగ్రత్త చర్యలు గైకొనాలనే విషయంలో అందరం కలిసి ఆలోచిద్దామని ఆయన సభ్యులకు చెప్పారు.

నెహ్రూ పేరిట ఢిల్లీలో విశ్వవిద్యాలయం

రాజ్యసభలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 (పి. టి. ఐ)

ఢిల్లీలో నెహ్రూ పేరిట మరో విశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికి ఉద్దేశించిన బిల్లును నేడు విద్యామంత్రి అగ్గాల రాజ్యసభలో ప్రతిపాదించారు.

రామాలయోద్ధరణకు త్వరలో కొత్త సంఘం ఏర్పాటు

మంత్రి ఆలపాటి వెంకటరామయ్య ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 24

భద్రాచల రామాలయం ఉద్ధరణకార్యక్రమాన్ని నిలయినంత త్వరలో పూర్తి చేయాలని ప్రభుత్వం అభిలషిస్తున్నదని రాష్ట్ర దేవాదాయ ముజ్రాయీ మంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య నేడు ఇక్కడ పత్రికా విలేకరులతో వ్యవహరిస్తూ అన్నారు.

ప్రస్తుత అంచనాల ప్రకారం దీనికి అదనంగా పదిలక్షల రూపాయల వ్యయం కాగలదని ఆయన అన్నారు

ఈ దేవాలయోద్ధరణకు కొత్త సంఘ నియమావళి విషయంపై ఇంతవరకూ తుది నిర్ణయం గైకొనలేదనీ ఆ నియమావళి త్వరలోనే రూపొందించడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమ నిర్వహణకు విశాఖపట్నం కమిటీ 19 లక్షల రూపాయలు సేకరించినదనీ, పశ్చిమగోదావరి 17 లక్షల రూపాయలు స్వయం చేయడం జరిగినదనీ తిరుమలదేవి కార్యాలయం వారు తెలియజేస్తున్నారని మంత్రి అన్నారు.

మూడుస్థంభాల జరుగుతున్న మేరలో గర్భగుడి ప్రస్తుతం ఉన్న ప్రదేశంలోనే వుంటుందని మంత్రి అన్నారు.

భద్రాచలంలో రోడ్ల అభివృద్ధికి రెండు లక్షల రూపాయలు కేటాయించినట్లనీ ఇదివరకే పరిపాలన నిర్ణయించినట్లనీ మంత్రి అన్నారు.

ఈ దేవాలయాన్ని సందర్శించినప్పుడు తాను లేఖను సమర్పించడం జరిగినదని, పరిపాలకుల ఎంత వ్యయ పరిధిలోనే నివేదికలు ప్రభుత్వానికి లేదని మంత్రి అన్నారు. కళ్యాణ మండపం పునరుద్ధరణకు మూడున్నరలక్షల రూపాయలు వ్యయపరచినట్టు చిత్తు అంచనాల ద్వారా తెలుస్తున్నది. ఈ పని పూర్తి కావడానికి అంతే సొమ్ము ఇంకా వ్యయపరచవలసి ఉంటుందని ఆయన అన్నారు.

చిత్రకూటంవద్ద కట్టడానికి ఇంతవరకూ 1 లక్ష, 70 వేల రూపాయలు వెచ్చించడం జరిగింది. ఇది పూర్తి కావడానికి మరి మూడులక్షల రూపాయలు అవసరమవుతాయి. గత్యాయ పునరుద్ధరణకు సుమారు లక్ష రూపాయలు అర్చువెట్టి ఉంచాలి దీనిని పూర్తి చేయడానికి ఇంకా రెండు, స్వల్పలక్షల రూపాయలు వ్యయపరచవలసి ఉంటుంది.

భద్రాచలం ఆలయానికి 86 వేల రూపాయలు చెల్లించారు. అది పూర్తి కావడానికి ఇంకా లక్షన్నర రూపాయలు అవసరమవుతాయి.

కాము ఇచ్చి విశాఖపట్నం కొన్ని సమస్యలు ప్రతిమే విడదీయాలనుకుంటారు కొంతమంది నిర్దిష్టంగా పేర్కొన్నారనీ, అయితే కమిటీ రిపోర్టులో ఆ విషయాలు సరిగా లేవనీ తమకు పీర్యాదులు వచ్చాయనీ మంత్రి చెప్పి దించారు.

విశాఖపట్నం ఇన్నర్‌హార్బర్ నేవీ వారు తీసుకోకపోతే కాగ్రాలు కొత్తగా కట్టడానికి మంత్రి విజ్ఞప్తి చేశారు. 8 లక్షల 80 వేల రూపాయలు మేరకు ఈ కాగ్రాలు తప్పనియి. వీటిలో కనీసం సగం లక్షల రూపాయలు తక్షణ అవసరమనీ మంత్రి అన్నారు.

మూడుస్థంభాల జరుగుతున్న మేరలో గర్భగుడి ప్రస్తుతం ఉన్న ప్రదేశంలోనే వుంటుందని మంత్రి అన్నారు.

భద్రాచలంలో రోడ్ల అభివృద్ధికి రెండు లక్షల రూపాయలు కేటాయించినట్లనీ ఇదివరకే పరిపాలన నిర్ణయించినట్లనీ మంత్రి అన్నారు.

భద్రాచలం పరిసరగ్రామాలలో దేవాదాయ భూమి సుమారు వేలు ఎకరాలున్నదనీ, అక్రమంగా కొందరి చేతులలోనికి ఆ భూములు చేరిపోయినట్లు తెలుస్తున్నదనీ దేవాదాయ శాఖకు ఇంకా లేదనీ మంత్రి అన్నారు. అక్రమంగా ఆక్రమించినవారిని ఆ భూములు తొలగించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగినదని శ్రీ ఆలపాటి రామయ్య తెలిపారు.

నేషనల్ సేవింగ్స్ బహుమతి బాండ్లు

ఏయేటికాయేడు పెంపొందే బహుమతి!!!

ఉజ్జ్వల భవిష్యత్తుగల చక్కని కానుక

అన్ని తపాలా కార్యాలయములలో మూ. రు. 5, 10, 50, 100, 1000లు గణింపులలో ఆకర్షణీయమైన కవర్లలో అభిస్తాయి; బహుమాన క్రమాన ఆర్థిక దృష్టికి; దేశభక్తికి, బహుమాన గ్రహీతయొక్క భూతదృష్టిగల వ్యక్తిత్వానికి ఇవి చిహ్నాలు.

ఇది ఎలా పెంపొందుతుందో చూడండి!

ఈ ఈబాడు ఇచ్చిన రు. 50/-లకు పన్ను 12సంవత్సరాల కాలిక రక్షణ పరి ఫి కెటును మార్చినప్పుడు పరిణతి దశలో దాని విలువ రు.82-50 లకు పెంపొందుతుంది.

ఈ విధంగా ఈ బహుమతి విలువ దాదాపు రెట్టింపు అవుతుంది.

పూర్తి వివరాలను మీకు సమీపంలో వున్న తపాలా కార్యాలయం నుంచి తెలుసుకోండి

జాతీయ పొదుపు సంస్థ స్టేట్ కమిషనర్ కె ప్రకటన

బోర్డు ఆమోదిస్తుంది....

.... మెజారిటీ వోట్లతో విషయాలను బోర్డు ఆమోదిస్తుంది ఎఫ్ కేస్ త్రిస్టార్స్ బ్రాందీవున్న గ్రామాలను అందరూ పట్టుకున్నప్పుడు. అది అందరి ఆమోదాన్నిపొంది బ్యాకి గాంచినదని వేరే చెప్పనవసరం లేదు. అదనపు ఆల్కోహాల్ దినికిపాటి మరొకటిలేదు.



తయారుచేయు వారు:

దశరథ్ అండ్ కో, మైసూరు.

నేడే చూడండి

అమర్ - చిలకలగూడ

3 ఆటలు 2.30-6.00 9.30

నేటినుంచి!

రాహత్ విజయలక్ష్మి

ముషీరాబాద్ అమీర్ పేట

రోజు 3 ఆటలు 2.30 6.00. 9.3

శ్రీ శంకరరావు, రాజబాల, హాస్య శ్రీ గిరిబాబు, జయంతి

త్వరలో: ప్రభాత్ నిజామాబాద్

— పూర్ణ రిలీజ్ —

క్రిస్మస్ శుభాకాంక్షలు!

6 వ సంయుక్త వారం

వి. శాంతారాం నిర్మించిన

గీత్ గాయా పత్థరోంనే

(మ్యూజికల్ హిట్)

V. SHANTARAM'S SOCIAL CLASSIC

GEET GAAYA PATTHARON NE

DIRECTED BY V. SHANTARAM

శాంతారాం, జితేంద్ర సుకేంద్ర

నవరంగ్ - హైదరాబాద్

నటరాజ్ - సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 2.45. 6.00. 9.30

— విజయ్ రిలీజ్ —

నగరంలో ప్రదర్శనలు ఇవ్వనున్న సోవియట్ కళాకారుల నృత్య దృశ్యం

నేడే నగరానికి సోవియట్ కళాకారుల రాక

హైదరాబాద్ డిసెంబర్ 24

24 మంది సభ్యులుగల సోవియట్ కళాకారుల ప్రతినిధివర్గం రేపు హైదరాబాదుకు వస్తున్నది. ఈ కళాకారులు సోవియట్ యూనియన్‌లోని వివిధ రిపబ్లిక్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సాంస్కృతిక వినిమయ కార్యక్రమంక్రింద భారత ప్రభుత్వ ఆహ్వానంపై యీ ప్రతినిధివర్గం మనదేశంలో ఒక నెలపాటు సాంస్కృతిక పర్యటన జరుపుతున్నది. ఈ ప్రతినిధివర్గంలో, కిరోవ్ ఓపెరా, లెనిన్ గాడ్ బ్యాలే థియేటర్‌కు చెందిన ప్రైమా బెల్లెరినా నినెల్ ఖెటూగ్రోవా మరియు కీర్ స్కూల్‌కు చెందిన సోలోయిస్ట్ అనాటలీ నిక్నెలిన్, ఉక్రేనియన్ రిపబ్లిక్ సుప్రసిద్ధ కళాకారులు వర్వెరా పాట ఓపెరా, ఉజ్బెకిస్థాన్‌కు చెందిన ప్రఖ్యాత గాయకులు నెల్లి బషిరోవా, అమెరికన్ ఓపెరా, బ్యాలే థియేటరు మొదలైన వాటి ఓపెరా డాక్టర్ అజాద్ గరిబ్ యాన్ వంటి విఖ్యాత సోయట్ కళాకారులు ఉన్నారు. ఇగోర్ గ్రనోవ్ (పియానో), అల్ఫ్రెడ్ బైకస్, విక్టర్ జరిబోవ్ (గిటార్), కోక్సన్ట్సోవ్ మిచీక్, వ్లాడిమిరోవిచ్ (క్లారినెట్, పైప్), అనీలోలి యకాబ్‌లెవ్ ప్రభృతులు వాద్యసంగీతం సమకూరుస్తారు.

రష్యన్ జానపద, శాస్త్రీయ నృత్యాలు, ఓపెరాలు, బ్యాలేలు ఏర్పాటుచేశారు. సోవియట్ కళాకారులు పాల్గొనే కార్యక్రమాలను భారతీయ ప్రేక్షకులు చూడగలుగుతారు.

'ఆంధ్ర జానికి', 'హంస సరస్సు' వంటి ప్రసిద్ధ కార్యక్రమాలను సోవియట్ కళాకారులు 'ప్రదర్శిస్తారు' హైదరాబాదు రవీంద్రభారతి థియేటరులో డిసెంబరు 26,27,28వ తేదీలలో సాయంత్రం 6.30 గంటలకు సోవియట్ కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయి. వీరు బొంబాయి, పూణా, ఢిల్లీలలోకూడా ప్రదర్శనలిస్తారు.

కేంద్ర ప్రభుత్వానికి ఉపాధ్యాయుల వినతి

హైదరాబాద్, డిసెంబర్ 24

యు.ఎన్.ఐ.

కాలుగవ ప్రణాళికలో విద్యా విషయాలకు సంబంధించినతమ కోర్కెలను విన్నవించుకోడానికిగాను అఖిల భారత ఉపాధ్యాయ మండలి ప్రతినిధులు కొందరు వచ్చేవారం ప్రధానిని, విద్యామంత్రిని, ప్లానింగ్ కమిషన్ సభ్యులను కలుసుకుంటారు.

న్యాయాధీశుల వర్గాల కుటుంబాలలోని పిల్లలకు అన్ని స్థాయిలలోనూ ఉచితంగా చదువు చెప్పించాలని, దేశంలోని అన్ని ప్రాంతాలలోనూ విద్యారంగం నిర్వహణకు మోడల్‌గా ఉండాలని, ఉపాధ్యాయ సంఘాలకు పార్లమెంట్, పాఠశాల విద్యా వ్యవహారాల గ్రాంట్ల కమిషను గుర్తించాలని ప్రతినిధివర్గం విజ్ఞప్తి చేస్తుంది.

తిరుమలేశ్వరస్వామి రిట్ పిటిషన్ త్రోసివేత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 24

ప్రస్తుతం మన ఆక్రమణలో ఉన్న భూములను, ఇళ్ళను భూస్వాధీనీకరణ కార్యక్రమం క్రింద అధికారులు తిరుగకుండా చూడాలని కోరుతూ తిరుమలైకు చెందిన సుమారు 30మంది నివాసితులు సమర్పించుకున్న రెండు రిట్ దరఖాస్తులను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణన్ నాయర్ త్రోసివేశారు.

నాగా సమస్య

(1వ పేజీ తరువాయి)

శాంతిని శ్రీ అయ్యప్పన్ విజయవంతం చేయగలవారని వారు తమ వక్తవ్యంలో పేర్కొన్నారు.

శాంతి సంఘసభ్యులు బహిరంగ ప్రకటనలు చేయకపోవడం వాంఛనీయమనే కార్యవర్గ సభ్యుల అభిప్రాయంతో ప్రధాని ఏకీభవించినట్లు తెలుస్తున్నది. ఈ సంఘసభ్యులైన అస్సామ్ ముఖ్యమంత్రి శ్రీ బి. పి. కాలిహో ఆ ప్రకటన చేయగలరని ఆయన ఈ సందర్భంలో పేర్కొన్నారు.

చర్చలు కొనసాగించడం వాంఛనీయమనీ శాంతి సంఘస్థాపకి అంతరాయంగా పరిణమించే చర్యను ప్రభుత్వం గైకొనతలచలేదనీ ప్రధాని అన్నారు.

నేటి సమావేశంలో రాష్ట్ర సమస్యను శ్రీ ఎస్. ఎన్. మిశ్రా ప్రస్తావించారు. గత కొద్దిరోజులలో పత్రికలలో వచ్చిన ప్రకటనలన్నీ పార్లమెంటు సభ్యులకూ, ప్రజలకూ ఆందోళన కలిగించాయని ఆయన అన్నారు.

నిక్కిమ్ భూటాన్‌ల ప్రతినిధివేగాగా రాష్ట్రానికి కల్పించాలని శాంతి సంస్థాపక సంఘం తన "రాజీసూత్రం"లో పేర్కొనినట్లు కార్యశాయితమైన పత్రికలలో వార్త వచ్చినదని శ్రీ మిశ్రా అన్నారు. శాంతి సంస్థాపక సంఘ కృషికి సంబంధించిన విషయంలో దీనివల్ల కొన్ని ముఖ్యమైన సమస్యలు ఉత్పన్నమయ్యాయి తిప్పుచెప్పేవారో దానికు ఉన్నట్లు శాంతి సంఘం భావించుకుంటున్నదని ఆయన అన్నారు

నాగా శాంతి చర్చలలో ప్రభుత్వ ప్రతినిధి వ్యవహరించిన కార్యదర్శి చర్చకుగాను కొంతమంది పార్లమెంటు సభ్యులను అనో నిస్తుండడం ఇల్లకూడా శ్రీ మిశ్రా అభ్యంతరం తెలిపారు మంత్రిగారికి, ప్రధానిగారి ఆ విధంగా అహ్వానించవలసినదని ఆయనఅన్నారు

నిక్కిమ్‌లేక భూటాన్‌కు కల ప్రతినిధి తిని నాగా రాష్ట్రానికి కల్పించాలనే ప్రతిపాదనకు ఎన్నడూ ఆమోదించలేదని శ్రీ కె. డి. మాలవీయ అన్నట్లు తెలుస్తున్నది.

శాంతి సంఘం లేకానికి ఎంతో పోనిచేసినదని దానిని వెంటనే రద్దు చేయాలని, ఆ సంఘ సభ్యులెవరినీ నాగా రాష్ట్రంలో ప్రవేశించనియరాదనీ డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ అన్నారు.

ఆ సంఘంలోని కొంతమంది సభ్యుల వ్యవహారం సమస్యా పరిష్కారానికి దోహదకారిగా లేదని, ఆ ప్రవర్తనవల్ల అయోమయ పరిస్థితిని నెలకొంటున్నదని శ్రీ ఎ. పి. జైన్ అన్నారు. అటువంటి ప్రవర్తనే సభ్యులు కొనసాగించే పక్షంతో ఆ సంఘానికి గుర్తింపును ఉపసంహరించాలని ఆయన అన్నారు.

శ్రీ హెచ్. సి. మాథుర్ కూడా శ్రీ జైప్రకాశ్. పాట్ పట్ల ఆగ్రహం ప్రకటించారు.

సోషలిస్ట్ సభ్యుల బహిష్కరణ

(1వ పేజీ తరువాయి)

దిగా స్పీకర్ కోరినప్పుడు ఈ గొడవ ప్రారంభమైనది.

ప్రధానిని అభినందిస్తూ డాక్టర్ లోహియా ప్రవేశపెట్టిన తీర్మానానికి సంబంధించిన అంశాలపై ప్రకటనచేసే పక్షంలో డాక్టర్ లోహియా పన్నెండ్ చేసిన విషయం పాఠకులకు విదితమే.)

తాను చేసిన రెండు అభ్యర్థనలలో ఏదో ఒకదానిని ఆమోదించాలని శ్రీ యాదవ్ పట్టుపట్టగా, బయటకు వెళ్ళిపోవాలని ఆయనను స్పీకర్ ఆదేశించారు.

"మీ అజ్ఞలప్రకారం నేడు బయటకు వెళ్ళిపోతాను. కానీ మెజారిటి ప్రాతిపదికపై సభాకార్యక్రమంపాడుపోతుందని పెద్దగా అంటూ శ్రీ యాదవ్ బయటకు వెళ్ళిపోయారు.

కైబాబట్ల ప్రభుత్వ వైఖరి విమర్శిస్తూ ప్రధాని ప్రకటనకేనిక అనంతరం ఇదే పరిస్థితి మళ్ళీ నెలకొన్నది.

ప్రధాని ప్రకటన సంతృప్తికరంగా లేదనీ, తాము అడిగిన ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలనీ శ్రీ మధులిమాయే కోరారు.

స్పీకర్ ఆ కేళాలను పెడచెవిని పెట్టి తిరిగి అవేప్రశ్నలను అడుగుతూ ఉండడంవల్ల శ్రీ మధులిమాయే బయటకు వెళ్ళిపోవాలని స్పీకర్ ఆదేశించారు

ప్రోటోకాల్‌లోపం సభా కార్యక్రమానికి కొంతమంది సభ్యులు అడుపడుతూ ఉండడంవల్ల ఈ సంఘటనను సత్వరంలో ప్రచురించకుండా చేయాలని శ్రీ ఎ. పి. జైన్ సూచించారు.

కొందరపాటుతో పత్రికలపై అంతలు విరించరాదని స్పీకర్ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సభా కార్యక్రమానికి అంతరాయం కలిగించడానికి పాల్పడిన వ్యక్తులను గురించి ప్రజలు తమ అభిప్రాయాలను తాను పర్యవసానంగా వచ్చు స్పీకర్ అన్నారు.

ఎన్టీఆర్‌లో బదులు విజయవాడలో థర్మల్ పవర్ స్టేషన్

కేంద్ర ప్రభుత్వానికి పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి సూచన

కొత్తగూడెం, డిసెంబర్ 24 పి టి ఐ

మద్రాసు సమీపంలోగల ఎన్టీఆర్ లో నెలకొల్పాలని ఉద్దేశిస్తున్న ముప్పై మెగావాట్ల విద్యుత్పాదక కేంద్రాన్ని ఎన్టీఆర్‌కు బదులు విజయవాడలో నెలకొల్పాలని తాను కేంద్రానికి సూచించానని రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ శాఖా మంత్రి శ్రీ వి. సి. సుబ్బారెడ్డి చెప్పుకొచ్చారు విజయవాడలో విద్యుత్పాదక కేంద్రం నెలకొల్పటం వల్ల కృష్ణా ప్రణాళిక కాలంలో విజయవాడ-వాల్తేరు రైల్వేలైను మన లక్ష్యానికి రైల్వే లైనుగా మార్చే కార్యక్రమం త్వరగా అమలు చేయవచ్చని కూడా కేంద్రానికి తెలియజేశానని ఆయన అన్నారు.

ఖమ్మం జిల్లా పర్యటన సందర్భంలో పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ వి. సి. సుబ్బారెడ్డి వేడుకకుడికి వచ్చారు.

కార్యమయినంత త్వరలో కొత్తగూడెం, రామగుండం థర్మల్ స్టేషన్లు నిర్మాణం పూర్తి కావాలని ఈ థర్మల్ స్టేషన్లలో సింగరేణి బొగ్గును వినియోగించాలని తాను ఎంతో ఆతురతతో కోరుకుంటున్నానని శ్రీ వి. సి. సుబ్బారెడ్డి సింగరేణి కాలరీస్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సర్దండేకర్‌కు చెప్పినట్లు తెలుస్తున్నది.

నెల్లూరు థర్మల్ పవర్ స్టేషన్ పనే పిల్ నెలలో పని ప్రారంభమైందని ప్రారంభంలో రెండు నెలలపాటు ఈ పవర్ స్టేషన్‌లో చమురును వాడటం జరుగుతుందని ఆ తరువాత బొగ్గు వినియోగించటం జరుగుతుందని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు

రాష్ట్రంలో ఒక్కొక్క ప్రణాళికా కాలంలో నీ వందల మెగా వాట్ల చొప్పున విద్యుదుత్పాదనను కలిపి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు

సింగరేణి కాలరీస్‌లో ఉత్పత్తవుతున్న బొగ్గు కాలావధి నిల్వ ఉండిపోతున్నదని రాష్ట్రంలో అనేకసంఖ్యలో ప్రాజెక్టులు నిర్మాణం కావాలనీ ఈ ప్రాజెక్టులలో ఈ బొగ్గు ఇతోధికంగా వినియోగం కావాలని తాను కోరుతున్నానని కాలరీస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సర్దండేకర్ అన్నారు.

ప్రధాని ప్రకటన

(1వ పేజీ తరువాయి)

ఆడగవచ్చనీ స్పీకర్ ఆ సమయంలో అన్నారు. ప్రధాని ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదని, అందువల్ల తమకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలనీ శ్రీ యాదవ్ పట్టుపట్టారు. ఈ విధంగా పట్టుపట్టడంవల్ల పక్ష మంది వెళ్ళిపోవలసినదిగా శ్రీ యాదవ్‌ను స్పీకర్ ఆదేశించారు.

తాము బయటకు వెళ్ళిపోతున్నామనీ, అయితే తమ రెండు ప్రశ్నలకూ ప్రధాని స్పష్టమైన సమాధానం ఇవ్వాలని ఇంకా కోరుతూనే ఉన్నామని శ్రీ యాదవ్ అన్నారు.

"మనభూభాగాన్ని చైనాకు వదలాలనే ఉద్దేశ్యం నీకైనా ప్రభుత్వానికి ఉన్నయెడల చైనాతో దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకోవలసిన సంకల్పం ఉన్నదా"అని శ్రీ యాదవ్ ప్రశ్నించారు

శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని కొలంబో ప్రతిపాదనలపట్ల భారత ప్రభుత్వ వైఖరి మచ్చుమని, అది వ్యక్తీయ నైజాన్ని నిర్ణయించినదేనని అన్నారు.

"కొలంబో ప్రతిపాదనలో ఉన్నదానికి మించి మేమింక ముందుకు వెళ్ళజాలము"అని ఆయన అన్నారు.

ఉప్పెనప్రమాదం

1 వ పేజీ తరువాయి

ప్రజలు ఇళ్ళూ వాకిళ్ళూ కోల్పోయి నిరాశ్రయులైనారు. మనూరు నీడు విన్న కోట్ల ఆస్తినష్టం సంభవించిఉంటుందని అంచనావేశారు.

మనూరు 40మంది మరణించిఉంటారని, 400మంది జాలరులు ఆచూకీ తెలియడం లేదని అనధికార వార్తలు తెలుపుతున్నాయి.

ఆచూకీ తెలియకుండా పోయిన వేలం పడవలకోసం వైమానిక, నౌకాదళాలు గాలిస్తున్నాయి.

తమ పడవలకోసం చూడవలసిందిగా దక్షిణభారతీయ కోస్తాతీరాల అధికారులను సింహళ ప్రభుత్వం అభ్యర్థించింది.

పంబన్ - ధనుష్కోటి కోస్తా సమీపంలో ఒక నౌక అనేకమంది మృతదేహాలను చూచినట్టు కూడా సింహళ వార్త తెలుపుతున్నది.

ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి బాధితుల సహాయం కోసం ప్రధాని సహాయక నిధికుండ 25 వేల రూపాయలు మదరాస్ ముఖ్యమంత్రికి పంపారు. మృతుల కుటుంబాలకు తమ హార్దిక సానుభూతిని ప్రకటించారు.

ధనుష్కోటి-పంబన్ తీరానికిమూడు 200 మృతదేహాలు కొట్టుకొని వచ్చినట్టు నౌకా, వైమానిక అన్వేషణ ద్వారా తెలియవచ్చింది. ఈ మృతదేహాలలో అధికభాగం సింహళ జాలరులవని తెలుస్తున్నది. సింహళంలోని ట్రింకోమాలీ అస్పత్రిలో ఉప్పెన కారణంగా గాయపడిన సుమారు 100మంది చికిత్స జరుగుతున్నది. ట్రింకోమాలీ హార్బర్‌లో అనేక నౌకలు దెబ్బతిన్నాయి.

టి.టి.డి. ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

గేళ్ళవరకు మమ్ము పరవతి పరిధిలోకి ఇస్తారు.

పైగా పెట్టుబడులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీ కృష్ణమాచారి నేడు ప్రకటించిన సౌకర్యంవల్ల ప్రభుత్వం స్వయంగా అయానపరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించేటంతవరకు వడ్డీ చెల్లించడమో లేక డివిడెంట్ ఇవ్వడమో చేసినట్లవుతుందని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రత్యేక విలేకరి వ్రాస్తున్నారు.

ఆర్థికమంత్రి ప్రకటనపట్ల శ్రీ వి. డి. హిమత్సింగ్‌కా, రామేశ్వర్ జాంతియా మరికొందరు ప్రముఖ పారిశ్రామికులు హర్షం వ్యక్తంచేశారు.

8 వ సంయుక్త వారం!

ఛాయాచిత్ర వారి

మంచి మనిషి

దర్శకత్వం కె. ప్రత్యగాత్మ

సంగీతం రాజేశ్వరరావు చలపతిరావు

సాగర్ - హైదరాబాద్ అలంకార్ - సికిందరాబాద్

రోజు 3 ఆటలు 2.30 6.00 9.30

— వాణి రిలీజ్ —

నేడే ఉదయం 11-30 గంటలకు విడుదల!

* ద్రోణాచార్యుడిచే భీముడికి "మహాబలి" బిరుదు ప్రదానం.
* అక్క ఇంటిని దగ్ధం చేయడం
* దుర్యోధనుడు భీమునికి విషం ఇవ్వడం
* భీముడు హిడింబాసురుణ్ణి వధించి అతనిచెల్లెలు హిడింబిని వివాహమాడటం
* బకాసురుడు - భీమసేనుల యుద్ధం.
* పంచపాండవులు ద్రౌపదిని భార్యగా స్వీకరించడం.
* అభిమన్యుడు - ఉత్తరల పరిణయం.
* శ్రీ కృష్ణ రాయబారం.
* మహాభారత యుద్ధం.

మొదలైన ఘట్టాలను చూపించే మహోజ్వల చిత్రం.

జాయ్ ఫిల్మ్స్ వారి

వీర్ భీమ్‌సేన్



దారాసింగ్, ముంతాజ్, అనితాగుహ, మహిపాల్, పద్మారాణి, రణధీర, సంగీతాంగ్, సైగల్, బోగిందర్ సింగ్, [illegible] సుమి శాస్త్రి తదితరులు

నిర్మాత. దర్శకుడు: చంద్రకాంత్ సంగీతం: సి. రామచంద్ర పాటలు: పద్మిని

దిల్‌షాద్ హైదరాబాద్ మనోహర్ సికిందరాబాద్

నేడు, రేపు ఆదివారం 4 ఆటలు 11-30, 2-45, 6-00, 9-30

మార్కండేయ-వరంగల్

— మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్ —

నేటినుంచి!

రీగల్ సెలెక్ట్

ఖైరతాబాద్ బోలారం

3-30,6-30,9-30 2-30,6-00,9-30



ఎన్. టి. రామారావు, అంజలీదేవి, రాజబాబు రేలంగి, గిరిజ, గుమ్మడి

8 వ సంయుక్త వారం!

కమల్ హైదరాబాద్

ప్యారడైజ్ సికిందరాబాద్



రోజు 3 ఆటలు: 2.00 6.00 9.30

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors at the Deccan Chronicle Press, 56 Saroojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E. Editor: Gora Sastry.